ANDHRA BHOOMI Phone: Editorial—74003
SECUNDERABAD ANDHRA PRADESH Office—Three Lines 72126

Reg. H. 380

Largest Circulated Telugu Daily Published From The Capital

ఉదయం * *

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
సంవత్సరానికి	40-00	44-00	50-00
అర్ధ సంవత్సరానికి	20-00	22-50	26-00
మూడు నెలలకు	10-00	11-50	13-25
ఒక నెలకు	3-30	3-85	4-45

వివరాలకు : సర్క్యులేషన్ మేనేజర్, "ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం. ప్ర.)

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1967 ఏప్రిల్ 1 నుంచి

క్యాబినెట్ 249 సెం.మీ. వరకు	సెం.మీ.	3-00
కాంట్రాక్టు 250 సెం.మీ. 12 నెలలకు	"	2-00
కంపెనీ టెండర్లు, బోర్డు నోటీసులు, కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	సెం.మీ. (నర్ భారీ ఆదనం	4-00

వివరాలకు : అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్, "ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం.ప్ర.)

సంపుటి 8 : సంచిక 59 * సికిందరాబాద్ 30.11.1967 గురువారం * 6 పేజీలు : 10 పైసలు

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ సమావేశం నిరవధికంగా వాయిదా

ఘోష్ ప్రభుత్వాన్ని గుర్తించడానికి స్పీకర్ బిజయ్ బెనర్జీ నిరాకరణ

ముఖ్యమంత్రిపై దౌర్జన్యం: కౌన్సిల్‌లో గవర్నరుకు అనుకూలంగా రూలింగ్

కలకత్తా, నవంబర్ 29 (యు.ఎన్.ఐ;పి.టి.ఐ)

శ్రీఅజయ్ ముఖర్జీ నాయకత్వానకల మంత్రి వర్గాన్ని బర్తరఫ్ చేసి, డాక్టర్ పి. సి ఘోష్ నాయకత్వాన నూతన మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేయడం "రాజ్యాంగ విరుద్ధ"మని, గవర్నర్ గైకొన్న ఆ చర్య "చెల్లనేర"దని ప్రకటించి పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ సమావేశాలను స్పీకర్ శ్రీ బిజయ్ బెనర్జీ నేడు నిరవధికంగా వాయిదావేసారు.

"అసెంబ్లీకి తెలియకుండా ఆ ప్రభుత్వాన్ని మార్చారని స్పీకర్ అన్నారు. 1945 సంవత్సరంలో బెంగాల్ కువాడి మొద్దీన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అప్పటి అసెంబ్లీ స్పీకర్ చౌధురీ అలీ ఇచ్చిన ఒక రూలింగును ఆయన పేర్కొన్నారు.

"మంత్రి వర్గానికి అధారం శాసనసభ శాసనసభ మంత్రి వర్గాన్ని ఉంచామన్నము. తీసివేయనూవచ్చు గవర్నరు చేయవలసిందల్లా ఆయోధ ముద్ద వేయడమే మో. ఇందుకు భిన్నంగా జరిగితే ప్రజాస్వామ్యం నష్టపోతుంది పోతాయి" అని అప్పటి స్పీకర్ చౌధురీ అలీ తనరూలింగులో పేర్కొన్న అంశాన్ని స్పీకర్ శ్రీ బిజయ బెనర్జీ నేడు తన రూలింగులో ఉదాహరించారు.

నూతనమంత్రివర్గాన్ని శాసనగుర్తించనని స్పీకర్ చేసిన ప్రకటన ఇక్కడి రాజకీయ వర్గాలలో తీవ్ర సంచలనం కలిగించింది.

స్పీకర్ ప్రకటన జరిగిన వెంటనే ఢిల్లీకి టెలిప్రింటర్ ద్వారా వార్త వెళ్లింది. జరిగిన సంఘటనలను గురించి ఢిల్లీకి నివేదిక పంపినట్లు చీఫ్ సెక్రెటరీ తెలియజేసారు.

చీఫ్ సెక్రెటరీ హోమ్ సెక్రెటరీ ఇంకా వ్యాయ సలహారులతో కొత్త ముఖ్యమంత్రి శ్రీ పి.సి. ఘోష్ కలుసుకొని పరిస్థితిని గురించి చర్చించారు. ఒక విశేషపరిస్థితి ప్రభుత్వం కొనసాగగలదని చీఫ్ సెక్రెటరీ అన్నారు. స్పీకర్ నిర్ణయం పక్షపాతపూరితమని ఆయన అన్నారు.

స్పీకర్ చర్య రాజ్యాంగరీత్యా ఎంతవరకు సమంజసమన్న విషయం గురించి ముఖ్యమంత్రి అడ్వొకేట్ జనరల్‌ను సంప్రతించారు.

వీధులలో స్పీకర్‌కు ఘనస్వాగతం

రూలింగ్ ఇచ్చి సభనుండి గృహానికి వెళ్లుతుండగా నగర వీధులలో వేలాది మంది శ్రీ బెనర్జీకి హర్షధ్వానాలతో స్వాగతం చెప్పారు. ప్రజలు హర్షధ్వానాలు చేయడం తన రూలింగుకు వారు తమ ఆమోదం తెలుపడమేనని ఆయన అన్నారు. ఆయన గృహం ముందర కూడా వందలాది మంది చేరి హర్షధ్వానాలు చేశారు. కొన్నిచోట ఆయన చిత్రపటాన్ని తీసుకొని ఊరేగింపులు జరిపారు. కొందరు పేవ్‌మెంట్ల మీద నృత్యం చేసారు.

ఎగువ సభ అధ్యక్షుడు డాక్టర్ గుహా పి రాయ్ తీసుకు పూర్తిభిన్నమైన రూలింగు నిస్తూ గవర్నర్ చర్య బాధ్యతాన్ని ప్రశ్నించ డానికి వీల్లేదన్న అభిప్రాయాన్ని ప్రకటించారు.

కౌన్సిల్ అ తర్వాత డాక్టర్ పి.సి ఘోష్ పైనః అయిన మంత్రి వర్గంపైన మౌఖికవోటు ద్వారా విశ్వాసం ప్రకటించింది.

అసెంబ్లీలో స్పీకర్ రూలింగ్‌కు ప్రతికార చర్యగా ఆయనపై అవిశ్వాసం ప్రకటించడానికి కాంగ్రెస్ శాసనసభా పార్టీ నిర్ణయించింది. ఇదివరకే తీర్మానం ప్రవేశపెడదామనుకున్నారు.

ఈ తీర్మానంపై చర్చించడానికి స్పీకరు లేదా గవర్నరు తిరిగి అసెంబ్లీని సమావేశ పరచినట్లయితే సభాధ్యక్షత వహించవలసినవారు పట్టికలో మొదటి ఇద్దరు ఐక్యసంఘటనకు చెందినవారు. అవిశ్వాస తీర్మానం స్పీకరు, డిప్యూటీ స్పీకరు ఉపయులపై ప్రవేశపెట్టరాదు కాబట్టి ఈ ఇద్దరు పక్షంలో ఒకరు అధ్యక్షత వహించవలసి ఉంటుంది.

గవర్నర్ చర్యపై వ్యాయస్థానంలో విచారణ చేయడానికి వీల్లేదో స్పీకర్ చర్యమీకూడా వ్యాయస్థానంలో సవాల్ చేయడానికి వీల్లేదు.

సమావేశాలను వాయిదావేసి స్పీకర్ క్కడినుండి తమ మందిరానికి వెళ్ళిపోగానే అసెంబ్లీ భవనంలో కాంగ్రెస్, ఐక్యసంఘటన సభ్యులమధ్య ఘర్షణ జరిగింది. ఆ ఘర్షణకు పూర్వం ముఖ్యమంత్రి డాక్టర్ ఘోష్‌పై ఎవరో "కుర్చీ కుషన్" విసిరారు. అదివచ్చి ఆయనకు తగిలింది. ఘర్షణసందర్భంలో కూడా ఆయనను చెంప దెబ్బకొట్టారు.

"ముఖ్యమంత్రిపై దాడి జరిపిన ఎవరో వారిని చూడనివ్వండి" అని అరుస్తు కొంతమంది బయటనుండి అసెంబ్లీ భవనంలోకి వచ్చారు. అయితే కొంతమంది సభ్యులు వారికి నచ్చచెప్పి బయటకు తీసుకు వెళ్ళి పోయారు.

స్పీకర్ వెళ్ళిపోగా వేజరిగిన ఆకర్షణ వల్ల అసెంబ్లీ భవనంలో తీవ్రమైన గందరగోళ పరిస్థితి ఏర్పడింది.

కొంతమంది సభ్యులు ఒకరి కొకరు తోసుకుంటున్నట్లు చేతలు విసరుకొంటున్నట్లు కనిపించింది. డాక్టర్ ఘోష్ పైపునకు కొన్ని నీళ్ళ బుడ్లు విసరినట్టుకూడా కనిపించినది. ఆ సీసా బుడ్లలో ఒకటి పి. డి. యఫ్‌కు చెందిన శ్రీ ఖగెన్ బెనర్జీకి వెళ్ళి తగిలింది. ఆయన చొక్కాపై నీళ్ళు ఒలికింది.

ప్రతిపక్ష సభ్యులు ఆసెంబ్లీ వైపు నుండి ఒక కొయ్యముక్కను ఎత్తి ముఖ్యమంత్రి మీదకు విసిరారు. అది ఆయన నుదుటి ఎడమపార్శ్వ భాగంలో తగిలింది.

ముఖ్యమంత్రి తమ మందిరానికి రాగానే కాంగ్రెస్ సభ్యులు శ్రీయుతులు శంకర్ దాస్ బెనర్జీ, సిద్ధార్థ శంకర్ రేలతో మంతనాలు జరిపారు కాంగ్రెస్ ప్రభుత్వాలలో శ్రీ బెనర్జీ బెంగాల్ అడ్వొకేట్ జనరల్‌గా పని చేసారు.

"ఈ గుండాయిజానికి వేసేసి బెదరిపోను వారు విరికిపందలవలె వ్యవహరించారు. వారు తమ చర్యలఫలితం అనుభవిస్తారు అని ముఖ్య మంత్రి అన్నారు.

పశ్చిమబెంగాల్ అసెంబ్లీ నేటిమధ్యాహ్నం ఒంటిగంటకు సమావేశం కావలసి ఉండగా శాసన సభ్యులంతా ఉదయమే అసెంబ్లీ భవనానికి వచ్చారు.

కాంగ్రెస్ పార్టీకి చెందిన 180 మంది సభ్యులలో అస్వస్థులుగామన్న శ్రీ జగన్నాథ్ కొలే మినహా మిగిలిన 129 మిగతా 4వ పేజీలో

ఘోష్ మంత్రి వర్గాన్ని తొలగించాలని ఐక్య సంఘటన ప్రకటన

కలకత్తా నవంబర్ 29 (యు.ఎన్.ఐ) పశ్చిమ బెంగాల్ లోని డాక్టర్ పి.సి ఘోష్ మంత్రి వర్గాన్ని వెంటనే తొలగించి బర్తరఫ్ అయిన ముఖర్జీ మంత్రి వర్గాన్ని తిరిగి అధికారంలోకి తీసుకొని రావాలని ఐక్యసంఘటన నేడు కోరింది.

గవర్నర్ పదవినుండి శ్రీ ధర్మవీరను వెంటనే తొలగించాలని కోరుతూ ఐక్యసంఘటన ఈ సాయంత్రం ఒక ప్రకటన చేసింది. శ్రీ అజయ్ ముఖర్జీ అధ్యక్షత సమావేశం జరిగిన తర్వాత ఐక్యసంఘటన ఈ ప్రకటన చేసింది. రేపు జరిగే సమ్మె హర్తాళ్‌ను జయప్రదం చేయవలసిందని ప్రకటనలో ప్రజలకు విజ్ఞప్తి చేసింది. కోర్కెలు ఫలించేవరకు ఆందోళన కొనసాగుతుందని భవిష్యత్ కార్యక్రమం గురించి తర్వాత తెలియ చేయడమవుతుందని ప్రకటన తెలిపింది. పోలీసుల అకృత్యాలకు వారి ఎత్తుగడలకు తగు విధంగా జవాబు చెబుతున్నందుకు ప్రజలకు అభినందనలు తెలిపింది. ద్రోహులు తామే ప్రభుత్వంగా వ్యవహరిస్తున్నారని వారికి ప్రజల ముఖం చూచే ధైర్యంలేదని ఐక్యసంఘటన ప్రకటనలో పేర్కొన్నది. 60 వేల మంది పోలీసుల శాసలతోవారు అసెంబ్లీని అక్రమంగా సమావేశపరచినట్టు ప్రకటనలో వెల్లడించింది.

కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి పాటిల్, ధారియా పేర్ల సూచన

న్యూఢిల్లీ, నవంబర్ 29 (పి.టి.ఐ)

కాంగ్రెస్ అధ్యక్షపదవికి శ్రీ ఎస్. కె. పాటిల్ పేరుమీద బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి చెందిన 10 మంది ప్రతినిధులు ప్రతిపాదించారు. రాజ్యసభలోని మహారాష్ట్ర సభ్యుడు శ్రీ మోహన్ ధారియా పేరును 12 మంది పార్లమెంటు సభ్యులు సూచించారు.

కాంగ్రెస్ అధ్యక్షపదవికి అందరికి ఆమోదయోగ్యమైన అభ్యర్థి పేరును సూచించడానికై శ్రీ కామరాజ్ ఈ సాయంత్రం ఇక్కడ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో కాలుగుసార్లు సమావేశమై చర్చలు జరిపినప్పటికీ అభ్యర్థి నిర్ణయం జరుగలేదు. రాత్రి పొద్దుపోయిన తర్వాత శ్రీ కామరాజ్ విలేకరులతో మాట్లాడుతూ తాను రేపు తిరిగి ప్రధానిని కలుసుకొంటానన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక ఏకగ్రీవంగా జరగడానికి అవకాశాలు ఉన్నట్లు తాను ఇంకా భావిస్తున్నానన్నారు.

రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ యం.ఎల్. సుఖాడియా నేడు ఇక్కడ శ్రీ కామరాజ్‌ను ప్రధానిని కలుసుకొని చర్చలు జరిపారు.

నేటినుండి అసెంబ్లీని వాయిదా వేస్తూ గవర్నర్ ధర్మవీర చర్య

స్పీకరుప్రకటనవల్ల ప్రభుత్వానికిపచ్చినమార్పేమీ లేదని రేడియోలో ముఖ్యమంత్రి ఘోష్ వివరణ

కలకత్తా, నవంబర్ 29 (పి.టి.ఐ)

అసెంబ్లీని నేటి రాత్రినుండి కాలనిర్ణయం లేకుండా వాయిదావేస్తూ గవర్నర్ ధర్మవీరఉత్తర్వులు జారీచేసారు.

నవంబర్ 30వ తేదీనుండి అసెంబ్లీ సమావేశాలు జరగకుండా గవర్నర్ ఉత్తర్వులు ఇచ్చారని అసెంబ్లీ కార్యదర్శి శ్రీ పి. గాయ్ ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా ప్రతినిధికి తెలియజేసారు.

ముఖ్యమంత్రి ప్రకటన

ప్రభుత్వాన్ని గుర్తించడం లేదని నేడు అసెంబ్లీలో స్పీకర్ చేసిన ప్రకటనకు వ్యాయరీత్యా విలువేమి లేదనే ప్రభుత్వం ఎప్పటివలనే పరిపాలన కొనసాగిస్తున్నదని ముఖ్యమంత్రి డాక్టర్ పి. సి. ఘోష్ ఆకాశవాణి కలకత్తా స్టేషన్ నుండి ప్రసంగిస్తూ స్పష్టం చేసారు.

తాను వాయకత్వం వహిస్తున్న మంత్రివర్గం పట్ల అసెంబ్లీలో సభ్యులు విశ్వాసం ప్రకటించడానికిఅవకాశం ఇవ్వలేదని ప్రభుత్వం పట్ల విశ్వాసం ప్రకటిస్తూ అత్యధిక సంఖ్యాకులైన సభ్యులు లిఖితంగా తెలియజేసినప్పటికీ వారికి అసెంబ్లీలో అవకాశం ఇవ్వలేదని ఆయన పేర్కొన్నారు.

అజయముఖర్జీ ప్రభుత్వాన్ని రద్దు చేయడం. తనను ముఖ్యమంత్రిగా నియమించడం తనసలహాపై గవర్నర్ అసెంబ్లీ సమావేశాన్ని ఏర్పాటు చేయడం మొదలైన విషయాలు స్పీకర్ అధికారపరిధి లేవని డాక్టర్ ఘోష్ స్పష్టం చేసారు

స్పీకరు అసెంబ్లీలో నుండి వెళ్ళిపోక ముందే రౌడీ తిష్టలు ప్రారంభమైనవనీ సభ్యుల భద్రతకు స్పీకరు ఎటి ఏర్పాటు చేసినట్టు కనిపించలేదని డాక్టర్ ఘోష్ ఆరోపించారు.

జ్యోతిబాసు వ్యాఖ్య

అసెంబ్లీని వాయిదావేసిన గవర్నర్ చర్యకు నేటిరాత్రి ఒక ప్రకటనలో మాజీ డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు అదిక్షేపించారు.

రాజ్యాంగ రీత్యా ప్రతిష్టంభన ఇది వరకే ఏర్పడినదనీ అసెంబ్లీని వాయిదా వేయడం ద్వారా ఈ ప్రతిష్టంభనలోగల లేదనీ శ్రీ జ్యోతిబాసు అన్నారు

హింసాత్మక చర్యలను అరికట్టడానికి ప్రభుత్వం వికల చర్యలను గైకొంటున్నదనీ, శాసన విధేయులైన ప్రజలు అరాచక చర్యలను అణచివేయాలని ఆశిస్తున్నామని డాక్టర్ ఘోష్ తమ రేడియో ప్రసంగంలో అన్నారు.

నేడు అసెంబ్లీలో తనపై ఒక సభ్యుడు కొయ్యవస్తువును విసిరిన సంఘటనను ప్రస్తావించి అది తన ముందున్న దీపపుస్తెమ్మెకు మొదట తగిలిఉండకపోతే తనకు ప్రాణహాని జరిగి ఉండేదని ఇట్టిహింసా చర్యలకు ప్రభుత్వమూ సహించదనీ డాక్టర్ ఘోష్ అన్నారు.

డాక్టర్ ఘోష్ మంత్రి వర్గాన్ని గుర్తించడానికి నిరాకరిస్తూ అసెంబ్లీని నిరవధికంగా వాయిదా వేసిన స్పీకరు చర్యను కొందరు విమర్శించగా కొందరు బలపరుస్తూ ప్రకటనలు చేసారు.

ఆలిండియా రేడియో నేటి రాత్రి ముగ్గురు న్యాయ శాస్త్రవేత్తల అభిప్రాయాలను ప్రసారం చేసినది. అందులో శ్రీ ఎమ్. సి. సెతల్వాడ్, శ్రీ ఎమ్. ఎన్. కౌల్ స్పీకరు చర్య వ్యాయసమ్మతం కాదని వ్యాఖ్యానించారు. శ్రీ ఎన్. సి చటర్జీ మాత్రం స్పీకర్ చర్య సక్రమమేనని అభిప్రాయం ప్రకటించారు.

కొత్త మంత్రివర్గాన్ని గుర్తించబోనని స్పీకర్ చేసిన ప్రకటనకు తెలుగు లేదని దానిని ఎవరూ సవాలు చేయడానికి కూడా వీలులేదనీ కలకత్తాలో ప్రముఖ న్యాయవాది శ్రీ శశాంక శేఖర సన్యాల్ అభిప్రాయం ప్రకటించారు.

సభా వ్యవహారాలలో స్పీకర్ ఏమినరూలింగ్ ఇవ్వవచ్చునాగాని, మంత్రి వర్గాన్ని గవర్నర్ రద్దుచేయడంగురించి మాట్లాడే హక్కు లేదని మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి.సి. సేన్ అన్నారు.

కొత్త మంత్రివర్గం సర్వాటు వ్యవహారం రాజ్యాంగ సమ్మతమో కాదో నిర్ణయించే అధికారం స్పీకరుకు లేదని హైదరాబాద్‌లో మాజీ అడ్వొకేట్ జనరల్ శ్రీ నరసరాజు వ్యాఖ్యానించారు.

చవాన్ ప్రకటనచేసే సూచన

బెంగాల్ పరిస్థితిపై నేడు పార్లమెంటులో హోమ్ మంత్రి శ్రీ చవాన్ ఒక ప్రకటన చేస్తారని ఢిల్లీలో తెలియవచ్చినది. అసెంబ్లీ స్పీకరు హక్కులనుగురించికూడా ఆయన మాట్లాడుతారు.

బెంగాల్ పరిణామాలు ప్రజాస్వామ్యానికి తీవ్ర ప్రమాదంగా కనిపిస్తున్న

(మిగతా 4వ పేజీలో)

కామరాజ్ ఆదాయం పన్ను గురించి ఆరోపణల ఖండన

న్యూఢిల్లీ నవంబర్ 29 (పి.టి.ఐ)

కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీ కామరాజ్ 1963-64నుండి ఆదాయం పన్ను చెల్లించకుండా ఎగవేస్తున్నారని, వెనుకటి కుటుంబానికి చెందిన అలహాబాద్‌లోని "ఆనందభవన్" విలువను తీర్పులుగా మంత్రిమే నిర్ణయించారనే ఆరోపణలను ఆరికళాభ సహాయ మంత్రి శ్రీ కె. సి. పంత్ నిన్న లోక్ సభలో ఖండించారు.

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్ ముఖ్యమంత్రి పదవి వదలిన తరువాత పన్ను చెల్లించవలసినంత ఆదాయం లేనందున లేదని, అందువల్ల ఆదాయం పట్టికసమర్పించవలసిన అవసరమే లేదని శ్రీ పంత్ అన్నారు.

శ్రీ కన్వర్ లాల్ గుప్త ప్రశ్నకు సమాధానంగా శ్రీ పంత్ యీవివరణ చెప్పారు.

పార్లమెంటు ఉభయ సభలలో మీమాంస

న్యూఢిల్లీ, నవంబరు 29 పి.టి.ఐ

పశ్చిమ బెంగాల్‌లో నెలకొన్న అసాధారణ పరిస్థితి గురించి చర్చించాలని లోక్‌సభలో చాలామంది సభ్యులు కోరారు. కాని దేశీయాంగ శాఖమంత్రి శ్రీ వై.బి. చవాన్ ఇది కేవలం పశ్చిమ బెంగాల్ ఆంతరంగిక వ్యవహారమని ప్రభుత్వం రాజ్యాంగ బద్ధమవునాకాదా అన్న విషయంపై తిరుగు చెప్పే అధికారం స్పీకరుకు ఉన్నదా అన్నదే అసలు ప్రశ్న అని అన్నారు.

పశ్చిమబెంగాల్ పరిస్థితిపై ప్రకటన చేయాలని ఉభయసభలలోను సభ్యులు కోరారు. స్పీకరు ప్రభుత్వాన్ని గుర్తించవచ్చునా అని రాజ్యసభ సభ్యులు కొందరు ప్రశ్నించగా పూర్తి వివరాలు ఇంకా అందలేదని రాజ్యసభ వాయకుడు శ్రీ కైలాస్ నాథ్ వాంచూ అన్నారు.

అసెంబ్లీలో ముఖ్యమంత్రి డాక్టర్ ఘోష్ గాయపడినసంఘటనదారుణమైనదని స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ లోక్‌నాథ మిశ్రా. జనసంఘ సభ్యుడు శ్రీ ఎస్.ఎన్ భండారీ అన్నారు.

గవర్నర్ ప్రముఖ్యమంత్రిగా నియమించినవ్యక్తి మంత్రివర్గాన్ని గుర్తించనని స్పీకర్ అనడానికి వీల్లేదనికాంగ్రెస్ సభ్యుడు శ్రీ పారసారథి అన్నారు.

నదీజలాల సమస్యపై తిరిగి త్వరలో చర్చలు

పరిష్కారం సాధ్యం కాకపోతే ట్రిబ్యునల్‌కు నియమిస్తామని కేంద్ర మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 29 (పి. టి. ఐ) (యు.ఎన్.ఐ)

కృష్ణా గోదావరి నదిజలాల వివాదంపై పరిష్కారం కుదర్చడానికి గాను ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ త్వరలోనే మహారాష్ట్ర, ఆంధ్ర, మైసూరు ముఖ్యమంత్రులతో చర్చలు జరుపుతారు.

కేంద్ర ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె. యల్. రావు నేడు రాజ్యసభలో ఈ విషయం తెలియ చేసారు.

నదిజలాల సమస్య గురించి సభ్యులు అరగంటకు పైగా ప్రశ్నలు వేసారు.

పరిష్కార సాధనలో, జాప్యంపట్ల పలువురు మహారాష్ట్ర, ఆంధ్ర సభ్యులు ఆందోళన వ్యక్తపరిచారు. అంతర్ రాష్ట్ర నదీజల వివాదాల చట్టం క్రింద వివాదాన్ని ట్రిబ్యునల్‌కు నివేదించాలని కొందరు సూచించారు.

చర్చలు సంప్రతింపుల ద్వారా కుదుర్చుకొనే ఒప్పందం రాష్ట్రాల మధ్య మరింత స్నేహభావాన్ని పెంపొందిస్తుందని, ట్రిబ్యునల్ తిర్పువల్ల కొందరికి ఆశాభంగం కలగడం, కొందరు విచారించడం జరగవచ్చునని డాక్టర్ రావు అన్నారు.

ఈ కారణంవల్లనే వివాద పరిష్కారాన్ని సంప్రతింపులద్వారా సాధించాలని ప్రధాని ప్రయత్నిస్తున్నారని ఆయన చెప్పారు.

అక్టోబర్ 6వ తేదీన జరిగిన సమావేశంలో ఈ వివాదానికి సంబంధించిన వివిధవిషయాలను చర్చించారనిడాక్టర్ రావు చెప్పారు.

వివరాలను వెల్లడించడానికి నిట్టుకు ఆయన నిరాకరించారు.

లీగల్ నోటీసు

మహారాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు ఇవ్వతలచిన లీగల్ నోటీసు వ్యవహారం గురించి తమకు ఆ రెండు రాష్ట్రాలలో దేనిమండి వర్తమానం లేదని డాక్టర్ రావు ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

"రెండు రాష్ట్రాలలో దేనిమండి వర్తమానం లేని పరిస్థితిలో ప్రత్యేకంగా వార్తలపై ఆధారపడి నేనేమీ చెప్పలేను" అని ఆయన అన్నారు.

"సమస్యను సామరస్య పూర్వకంగా పరిష్కరించడానికి ఇంకా ప్రయత్నిస్తాము, అది సాధ్యం కాకపోతే అంతర్ రాష్ట్ర వివాదాల చట్టం ప్రకారం చర్యగైకొంటాము" అని మంత్రి ప్రకటించారు.

మూడు రాష్ట్రాలు చర్చిస్తున్న అంశాలివి: 1) కృష్ణ, దాని ఉపనదుల జలాలను ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి అవసరాల నిమిత్తం కొంకణ పశ్చిమ తీరానికి తరలించ వచ్చునా? 2) పరిణీ నిమిత్తం కృష్ణలో లభ్యమౌతున్న నీటి పరిమాణం ఎంత? (3) నాగార్జున సాగర్ ప్రాజెక్టువద్ద కెస్టేగేట్ల నిర్మాణం.

ప్రాజెక్టు ప్రథమ దశలో క్రెస్టేగేట్ల ప్రధానాన్ని చేర్చే విషయమై తాను సందేహం వ్యక్తపరచినట్టు పత్రికలలో వచ్చిన వార్తలమీగురించి శ్రీ ఎ. జి. కులకర్ణి అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ అట్టివార్తలు నిజంకావని ఆయన స్పష్టం చేసారు.

క్రెస్టుగేట్లను నిర్మించినా నిర్మించకపోయినా నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా ఆంధ్రప్రదేశ్ వాడుకునే నీటి పరిమాణం 26 కోట్ల 40 లక్షల ఘనపుటడుగులని కేంద్రం ఇదివరకే స్పష్టం చేసినదనీ దానిని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించినదనీ మంత్రి వివరించారు.

నాగార్జునసాగర్ క్రెస్టు గేట్లకు సంబంధించిన వ్యవహారాన్ని సమగ్రంగా దర్యాప్తు జరిపి వివరాలను ప్రధాని ఏర్పాటుచేసిన ముఖ్యమంత్రుల సమావేశానికి తెలియచేసినట్లు ఒక ప్రశ్నకు సమాధానంగా డాక్టర్ రావు చెప్పారు.

శ్రీ యెల్లారెడ్డి ప్రశ్నకుసమాధానమిస్తూ సమస్య పరిష్కారానికి ఒక గడువును నిర్ణయించడం సాధ్యంకాదని మంత్రి చెప్పారు.

అరగంట తర్వాత కూడా ప్రశ్నలు కొనసాగుతుండగా శ్రీ భూపేష్ గుప్త లేచి "ఇంకా ఎంతసేపు ఈ ప్రశ్నల ప్రవాహం" అని అడిగారు.

అంతటితో నదీజలాల సమస్యపై ప్రశ్నోత్తరాలు ముగిసాయి.

నగరంలో నిషేధాజ్ఞలను ఉల్లంఘించిన ప్రతిపక్ష కార్యకర్తల అరెస్టు, విడుదల

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 29

నగరంలో నిషేధాజ్ఞలను ధిక్కరించి ఊరేగింపు నిర్వహించడానికి ప్రయత్నించిన 182 మంది ప్రతిపక్ష కార్యకర్తలను పోలీసులు నేడు అరెస్టుచేసి సాయంత్రం విడుదల చేసారు

మధ్యాహ్నం నిషేధాజ్ఞలను ఉల్లంఘించడానికి జనసంఘ కార్యకర్తలు ప్రయత్నించి అరెస్టయినారు ఊరేగింపు యత్నంలో పాల్గొనటానికి చార్మినార్ వద్ద వెయ్యిమంది జనసంఘ అభిమానులు గుమికూడారు.

ఆ తర్వాత కమ్యూనిస్టులు ఇతర అతివాద వర్గాలు సంయుక్త పోరాట పార్టీ మజ్లిస్ మొదలైన పార్టీలు నిషేధాజ్ఞలను ఉల్లంఘించి సభ జరిపడానికి మిలాన్ బజార్ లోనూ, చార్మినార్ వద్ద కూడా ప్రయత్నించారు. ఇతర జనసమ్మేళనాలతోపోలిస్తే మిగతా ప్రతిపక్షాలన్నీకలిసి చేసిన ప్రయత్నం చెప్పుకోతగినదిగా కనిపించలేదు.

స్కూలు విద్యార్థుల ఉద్యమం సందర్భంగా ఈ రోజూ ఎక్కడ అల్లర్లు జరగలేదు. పాఠశాలలన్నీ మూసివేసారు.

జనసంఘం ఊరేగింపు

నిషేధాజ్ఞలను ధిక్కరించి చార్మినార్ నుండి ఊరేగింపు జరపడానికి ప్రయత్నించినందుకుగాను రాష్ట్రశాఖ అధ్యక్షుడు శ్రీ ఎ. లక్ష్మీనారాయణతో సహా 50మంది జనసంఘ సభ్యులనుపోలీసులు అరెస్టు చేసారు.

బస్సుచార్జీలు, నిత్యవస్తువులపెంపుదల అధిక ధరల పెరుగుదల పట్ల నిరసన తెలియజేయడానికి గాను ఊరేగింపు జరపాలని జనసంఘ సభ్యులు ప్రయత్నించారు.

జనసంఘ కార్యకర్తలు కాషాయి రంగుటోపీలు, పార్టీగుర్తులు ధరించి జట్లు జట్లుగా ఊరేగింపు జరపడానికి ప్రయత్నించారు. పోలీసులు వారిని అపి ట్రక్కులలో ఎక్కించుకొని పోలీస్ కంట్రోల్ రూముకు తీసుకు వెళ్ళారు.

కార్యకర్తలను ట్రక్కులలోకి ఎక్కిస్తుండగా ఇద్దరు పోలీసులకు కండక్టర్ దెబ్బలు తగిలాయి.

పోలీస్ కాలాలా లేకుండానే పోలీస్ ట్రక్కు కంట్రోలు రూముకు వెళ్లినది.

చార్మినార్ నుండి ఊరేగింపుగా వెళ్లి సెక్రటేరియట్ లో మంత్రి తిమ్మారెడ్డికి ఒక విజ్ఞాపన పత్రం అందజేయాలని జనసంఘ కార్యకర్తలు సంకల్పించారు.

ఊరేగింపు జరపడానికి జనసంఘ కార్యకర్తలు అనుమతి కోరారు. పోలీసు అధికారులుఅనుమతి ఇవ్వకుండా నిషేధాజ్ఞలను జారీ చేసారు.

అరెస్టయిన వారిలో శ్రీ రామారావు ఎమ్. ఎల్. సి. నిపల్ కౌన్సిలర్ శ్రీ హనుమంతరావు శ్రీ నగనూలాల్ శ్రీ బహదూర్ మల్ కూడా ఉన్నారు.

గొప్ప ఫ్యాషన్ వార్త

30 రోజులల్లోపు. 60,000 మందికి పైగా సందర్శించి యున్నారు

బాంబేబజార్

-సిల్క్ ప్యారడైజ్-

జంటనగరాలలో ఆధునిక ఫ్యాషన్లకు, సరసమైన ధరలకు ప్రముఖ కేంద్రం

మీరెందుకు దర్శించకూడదు?

పంచాంగం

గురువారం - నవంబర్ 30

స్వస్తిశ్రీ చాంద్రమాన ప్లవంగనామ సంవత్సర కార్తీక కృష్ణ తదుత్తర రాత్రి గం. 1-09 నిం॥ వరకు. తదుపరి అమావాస్య విశాఖ రాత్రి గం 2-29 నిం॥ వరకు. తర్వాత అనురాధ వర్జ్యం ఉదయం గం. 10-12 నిం॥ ల నుండి గం॥ 11-37 నిం॥ వరకు.

దినమంతయూ నిర్వహింపదగినదిగా అశుభము. ఉదయము ప్రకారంగ కలంబంధి సయములకూ స్వీకృతులేవనకూ గృహప్రవేశ యందు శూర్యులకూ వ్యాపారపు ఒప్పందములకూ విలువైన వస్తువుల కొనుగోలునకూ శుభము. కాదు.

మధ్యాహ్న పాయం సమయములు వ్యాపార సంబంధ విషయములకూ ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ. స్వీకృతులేవనకూ. బహిరంగ సభలకూ బంధుమిత్రులనుండి సహాయం పొందుకూ శుభము. కాదు.

వ్యాపారరంగం:- వెండి బంగారములు సాధారణం. షేర్లు ధర తగ్గును మూలెలు మారెగింజలు, ప్రత్తి, జనపనార, యథాతథముగా నుండును.

ఆంధ్రభూమి

గురువారం, 30 నవంబర్ 67

మూల ప్రయోజనాలకు దూరమైన రాజకీయాలు

మన దేశంలో రాజకీయాలు ఆర్థిక విధానాన్ని ఆలంబనగా చేసుకొని లేవని డాక్టర్ గౌతమ్ మాథుర్ విమర్శించారు. డాక్టర్ మాథుర్ సాంఘిక శాస్త్రాల డీన్, ఆర్థిక శాస్త్ర అధ్యక్షుడు నగరంలో ఒక సెమినార్ లో మాట్లాడుతూ ఆయన అలా అన్నారు. ఆయన వివరణ బాగానే ఉన్నది. ఆయన మేధావి విద్వాంసుడు, స్వతంత్రంగా ఆలోచించగల, వర్తమాన రంగాన్ని పరిశీలించగల కుశాగ్రబుద్ధి.

ఆలోచించడమన్నది కరువై పోయిన ప్రస్తుత వాతావరణంలో వ్యక్తిగత అభిప్రాయాలను విశ్వాసాలను ప్రకటించడానికి కొంత ధైర్యం అవసరమవుతుంది. పరిశీలన పరిశోధన మృగ్యమైన వాతావరణంలో మనం ఉంటున్నాము. ఈ వాతావరణంలో విశ్వసించిన మాటలను దాపరికం లేకుండా ప్రకటించినట్లయితే, హర్షించడం జరగదు. పైగా కోపగించుకోవడం జరుగుతుంది. మేధావులకు స్థానంలేని కొత్త సంప్రదాయాన్ని స్థాపించాలని మనం యత్నిస్తున్నాము. మేధావుల అవసరం బొత్తిగా లేదు. తప్పించుకోడానికి వీలులేని అవస్థలలో వారిని ఒక భాగంగా పరిగణిస్తున్నారు.

డాక్టర్ మాథుర్ మరో విధంగా భావించినట్లయితే అయన కొంచెం అమాయకులని చెప్పక తప్పదు. లేకపోతే మన రాజకీయాలకు ఒక ఆలంబన అంటూ ఉన్నదన్న అభిప్రాయం ఆయనకు ఎందుకు కలగాలి? "కళ కళకోసమే" అన్న గత శతాబ్దపు సిద్ధాంతాలవలె నేటి రాజకీయాలు కూడా.

అధికారంలో ఉన్న మన రాజకీయ నాయకులు డాక్టర్ మాథుర్ అభిప్రాయాలను తప్పకుండా ఖండిస్తారు. మనకు పంచవర్ష ప్రణాళికలు ఉన్నాయి కదా? వాటి గురించి ప్రశ్నిస్తే డాక్టర్ మాథుర్ ఎలా సమాధానం చెప్పుకుంటారు.

మన మేధావులలో ఎక్కువ భాగం ఇటువంటి ప్రకటనలు చేయరు. వారు చాలా చాకచక్యంతో వ్యవహరిస్తారు. ఏమి మాటాడటం లాభకరమో వారికి తెలుసు. అధికారంలో ఉన్న వారికి ఎప్పుడూ అనుకూలంగా ఉంటారు. వారి ప్రాపకంకోసం ప్రాకులాడుతూ ఉంటారు. లౌక్యం అంటే అదే మరి.

"నిజాయితీగా తన అభిప్రాయాన్ని ప్రకటించిన వ్యక్తికి ఏదో ఒక పదం నుండి ఆపదలు తప్పవు" అని మన ప్రధాన మంత్రి స్వయంగా ఈ మధ్య అన్నారు. అంతకంటే ఇంకా ఏమి కావాలి?

మరి అకారణంగా ఆపదలను కోరి తెచ్చుకోవడం దేనికి? పాలకవర్గానికి నిపుణుల అభిప్రాయాలు అవసరం కాని. నిజాయితీగా మాటాడే వారి అభిప్రాయాలు అవసరం కాని ఎంత మాత్రం లేదు. అలాంటి అభిప్రాయ ప్రకటనవల్ల వారికి కలిగేది విసుగు మాత్రమే. వారికి కావలసిన దల్లా "చిత్తం" అంటూ చేతులు జోడించేవారు. అలాంటివారే జీవితంలో పైకి వస్తారు. తక్కినవారు మార్గమధ్యంలో నిరసనం చెంది నవపోతారు. అప్పటికైనా గుణపాఠం నేర్చుకోగలగాలి.

స్వాతంత్ర్యానికి పూర్వం మనపై పెత్తనం చలాయించే వ్యవస్థ ఒకటే ఉండేది. ఇప్పుడు ఎక్కడికక్కడ ఎన్నో వ్యవస్థలు ఏర్పడ్డాయి. చిత్రంగా ఉన్నా నిజపరిస్థితి అది.

సామాన్యుడు స్థానిక పెత్తందారుకు తల ఒగ్గి ఉండాలి. రాష్ట్ర ప్రభుత్వాలు ఢిల్లీ పాలకుల దన్నెర్పు చేయకుండా జాగ్రత్తపడాలి. కేంద్రప్రభుత్వం విదేశ ప్రభుత్వాలను అసంతృప్తి పరచకుండా వ్యవహరించాలి. మన ప్రభుత్వం రెండు పరస్పర విరుద్ధమైన విధానాలను అవలంబించాలని వారు ఆశించవచ్చుగాక. తప్పదు. ఇన్నీ చేయవలసినదే. నిజాస్వామ్యంలో, స్వేచ్ఛా వ్యాపారంలో మనకు విశ్వాసం ఉన్నదని అమెరికాకు నచ్చజెప్పాలి. సోవియట్ మేలు మన అంతిమ లక్ష్యమని అటు రష్యాను సంతోషపరిచాలి. పశ్చిమాసియా సమస్యలను కూడా సంతృప్తిపరచాలి. పాకిస్తాన్ కూడా కోపగించుకోకుండా వ్యవహరించాలి.

ఒక జాతి కాని, వ్యక్తి కాని ఒకే సమయంలో అందరూ ఆశించిన విధంగా ఉండటం సాధ్యం కాదు. అలా చేయడానికి ప్రయత్నించి మనం వ్యక్తిత్వాన్ని కోల్పోతున్నాము.

రాజకీయాలంటే మన నాయకులకు ఉన్న అభిప్రాయాలు వేరు. అధికారాన్ని సంపాదించుకోడానికి రాజకీయాలు ఒక సాధనమని మాత్రమే వారు భావిస్తున్నారు. ఉన్నత స్థానాన్ని అక్రమించుకున్న తర్వాత దానిని స్వలాభం కోసం ఉపయోగించుకోగలగాలి. అంతకుమించి వారికి ఇంకేమీ అవసరంలేదు.

హైదరాబాద్ లేఖ:

నిరుత్సాహ జనకమైన రాష్ట్రఆర్థిక స్థితి

రాష్ట్రార్థిక పురోగతికానికి సంబంధించిన సమస్యలు పేరుకొని పోతున్నాయి. ప్రస్తుత సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వపు ఆర్థిక వనరులు కుదించుకుపోవడంతో అభివృద్ధి మందగించడమే కాక కొన్నికొన్ని రంగాలలో స్తంభించిపోయింది కూడా.

ఇంజనీరు, ఇతరపాంతికోద్యోగులు గుమాస్తాలు, ప్రొఫెసర్లపైన పని భారం గత్యంతరంగా జరుగుతూ ఉన్నదనను కొదువు మొదలయిన కారణాలపైన వేలాది సంఖ్యలో పనిలో మనిషిని తొలగించారు. ఈ సంవత్సరం విద్య ఇంజనీరింగు కళాశాలలో శిక్షణ పొందిన కారు పదివురు ఉద్యోగాలు లేక ఇబ్బందుల పాలవుతున్నారు. ఇదంతా ప్రధానకారణం రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల ఆదాయం క్షీణించి పోవడమే.

ప్రస్తుత సంవత్సరపు రాష్ట్ర ప్రణాళికవ్యయం రు. 74కోట్ల 7 లక్షలని నిర్ణయించారు. నిజానికి మూడవప్రణాళికాలం నాటినుంచి అమలులోఉన్న పథకాలపై నిర్వహణ కొనసాగించడానికే రు. 100కోట్లు కావలసిన ఉందని అలా చేరిమొత్తం ప్రణాళికా ఖర్చు దాదాపు రు. 74 కోట్లకు పరిమితం చేయవలసివచ్చింది. ఇందులో రు 57 కోట్ల 60లక్షలు కేంద్రసాయం ద్వారా వచ్చినవి. మిగతావి రాష్ట్ర ప్రభుత్వం తన ఆదాయంలోనుంచే చేయాలి. ప్రస్తుత సంవత్సరం ప్రణాళిక మొత్తం వ్యయం దాదాపు రు. 95కోట్లు అని గమనించినప్పుడు, వివిధ రంగాలలో ఖర్చు ఎలా తగ్గించవలసిన పరిస్థితి ఏర్పడిందో గ్రహించగలరు.

రెండువారాల క్రిత రాష్ట్రోద్యోగులు, ప్రధాని కార్యదర్శి శ్రీ ఎన్. టి. రామారావు కాన్పరెన్సు ఢిల్లీ వెళ్ళి 1968-69 రాష్ట్ర ప్రణాళికవ్యయం గూర్చి, ప్రణాళిక సంఘ సభ్యులతో చర్చలు జరిపివచ్చారు. ఆదంతర్యంలోనే వచ్చేసంవత్సరం కేంద్రసహాయం రాష్ట్ర ప్రణాళికలకు ప్రస్తుత సంవత్సరపు సహాయం మేరకుమించదని స్పష్టం చేశాయి. తంగా తమ వర్గంలోనే అసంతృప్తి అంటే వచ్చే సంవత్సరంకూడా ఆంధ్ర రాష్ట్ర ప్రణాళిక వ్యయం రు. 75 కోట్లు లేక 80కోట్లకు మించదన్న మాట. యీ సంవత్సరం బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వం భూమిఅదనపుశిస్తువసూలు పెంచుతున్నట్టు హెచ్చరించి చట్టాలు లేవదీసారు. 80 కోట్లు కనీసం అదనపు ఆదాయం లక్ష్యపెట్టుకోవలసి వచ్చింది. ఇప్పటికే కొన్ని కోట్ల రూపాయల ఆదాయం లక్ష్యపెట్టుకోవలసి వచ్చింది. ఇప్పటికే కొన్ని కోట్ల రూపాయల ఆదాయం లక్ష్యపెట్టుకోవలసి వచ్చింది. ఒక్క యీ సంవత్సరమే మొత్తం లోటు రు. 16కోట్ల 60 లక్షలు ఉన్నదని అంచనా. ఇదివరకే పేరుకొనిపోయిన రిజర్వుబ్యాంకు ఓవర్ డ్రాఫ్టులు ఉండనే ఉన్నాయి. వీటిని తీర్చడానికే అదనపు ఆదాయం చాలక పోవచ్చును. ఈ పరిస్థితిలో కేంద్ర సహాయం ఉదారంగా లభించడమే ఒక్కటే రాష్ట్ర అభివృద్ధికి దోహదం చేయగలదు కాని కేంద్ర ప్రభుత్వ పరిస్థితి కూడా విదేశీ సహాయం తగ్గడంతో అంతంతమాత్రంగా ఉండిపోయింది.

ఈ పరిస్థితి ఎంతో "నిరుత్సాహకరంగా" ఉందని ప్రణాళికాశాఖ ఉన్నతోద్యోగి ఒకరు యీ విలేకరితో అన్నారు. కనీసం వచ్చే సంవత్సరం పరిస్థితి మెరుగుకావచ్చునని ఆశించిన ప్రభుత్వానికి ఇది చాలా ఆశాభంగంగా పరిణమించింది.

ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారు దాదాపు మూడువారాలు విదేశాలలో పర్యటించి తిరిగి రాగానే. ఎన్నో చిక్కు సమస్యల నెదుర్కొనవలసివచ్చింది. రాజకీయంగా తమప్రభుత్వం పటిష్టంగా ఉన్నప్పటికీ కాంగ్రెసు వ్యవహారాల తలనొప్పి ఆయనకు బాగానే ఉంది. మూడవ పర్యాయం కాంగ్రెసులో అసంతృప్తి వర్గానికి మూడవవంతు స్థానాలు ఇచ్చి, ఒక రెడదను ఆయన తొలగించుకున్నమాట నిజమే గాని యీ రాజీ పలితం ఎలా ఉంటుందో అనే సందేహం ఆయనకు కలుగుతూనే ఉన్నది. ఇక రెండవ దిన పారిపత్యం ముఖ్యమంత్రిగారని కడుమరొకసారి కాంగ్రెసు సంఘ సభ్యుల ఎంపికలో తమకుజరిగిన అన్యాయంగూర్చి తెలుపుకున్నారు. ఇంకా జిల్లా కాంగ్రెసు సంఘాలు ప్రదేశ్ కాంగ్రెసు సమావేశమునకు ఎన్నిక జరగవలసిఉంది. పిటికై ముఖ్యమంత్రి ముందు తమ వర్గీయులతో చర్చలు ప్రారంభించారు. నవంబరు 30న ముఖ్యమంత్రి మళ్ళీ ఢిల్లీ వెళ్ళనున్నారు. అక్కడినించి తిరిగివచ్చిన అనంతరమే ఆయన తననిర్ణయ మేమిటో తెలియజేయవచ్చును. ఏతే కాంగ్రెసు ఎన్నికల కార్యక్రమం ప్రకారం ప్రదేశ్ కాంగ్రెసు సభ్యత్వమును ఎన్నిక జరిగిపోతుందో లేదో చెప్పేవీలుగాలేదు.

ప్రదేశ్ కాంగ్రెసు అధినేత ముఖ్యమంత్రి విశ్వాసం చూరగొన్నవ్యక్తియై ఉండాలని వాంఛించడంలో ఆశ్చర్యం లేదు. ఏతే ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికలు రాజకీయరంగంలో జరిపించినట్లు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్ష స్థానానికి కూడా తమకుకూడా అంగీకారం యోగ్యంగా ఉండేవ్యక్తి ఎంపికజరగాలని అసంతృప్తి వర్గం అభిప్రాయపడుతున్నది. ఇదంతా అధికారవర్గం అంతగా సుముఖంగా లేదు. ఏతే పార్టీలో ఏ ఒకరి గూర్చి ఏకాభిప్రాయం ఇతరులకు కుదరలేదు. చివరకు వీరంతా ముఖ్యమంత్రి నిర్ణయానికే కట్టుబడి ఉంటారనడంలో సందేహానికి తావులేదు. కాకాని వెంకటరత్నం గారు యీఆదుమా పొలమంచి కదుసమర్థతతో ట్కాకే ప్రదేశ్ కాంగ్రెసు వ్యవహారాలను నిర్వహించి, ముఖ్యమంత్రికి అండగా ఉన్నారు. వీరు ఆ పదవిలో కొనసాగడానికి అసంతృప్తివర్గం సమ్మతించదని తెలుస్తున్నది. ఈయన పూర్తిగా ఒక వర్గపు ప్రతినిధిగావ్యవహరించారనివారి ఆరోపణ. శ్రీ టి. కొండయ్య, శ్రీ కాసిరెడ్డి ఎ.వి. శ్రీ భట్టాం శ్రీరాము మూర్తి, శ్రీ జె. చొక్కారావు, శ్రీ టి. హాయగ్రీవాచారగార్ల పేరు వినవస్తున్నాయి. ముఖ్యమంత్రి త్వరలోనే ఒక నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది.

(శాఫీ రైటర్ - ఇండియా న్యూస్ అండ్ ఫీచర్ ఎలియన్స్)

'ఇన్ ఫా' ప్రత్యేక విలేకరి

నీటి చార్జీల హెచ్చింపుపట్ల కార్పొరేటర్ల విమర్శ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 29

నిన్న జరిగిన నగర మున్సిపల్ కార్పొరేషన్ పర్యవసాన సమావేశంలో నీటిచార్జీలపెంపుదల ప్రతిపాదనకు నిరసనగా నీటిని పరిపాలనా చేయడానికి నిరాకరించిన నీటి పన్ను రేట్లు హెచ్చింపునకు సంబంధించిన తీర్మానం పరిశీలనకు రాగా ప్రతిపక్ష సభ్యులు దానిని తీవ్రంగా విమర్శించారు. తీర్మానంపై చర్చ జాయిదా పడ్డది.

నీటి పన్ను రేట్లను పెంచడం అన్యాయమని ప్రజలు అదనపు బరువు భరించే స్థితిలో లేని ఇడిపె డెంటు సభ్యుడు శ్రీ పద్మనాభం అన్నారు. జనతా పక్ష సభ్యుడు శ్రీ యం నామ మతిరావు మాట్లాడుతూ మాటాడారు.

మజిస్ సభ్యుడు సుల్తాన్ సలాహుద్దీన్ ఒవైసీ ధనికులకు పేదలకు ఒకే రకమైన నీటి రేట్లను నిర్ణయించడం సరైనదని వ్యక్తం చేస్తూ హేతుబద్ధమైన విధానాన్ని అవలంబించాలని సూచించారు. మౌలాలీలోని ఇష్టరోగుల దవాఖానాలయాన్ని పునరావాస కేంద్రానికి కూడా కేటాయించాలని వాటిని ఆక్కడికి తరలించ వలసిందిగా కేంద్రానికి అప్పగించి విషయంలో హెల్త్ కమిటీ రూపొందించిన తీర్మానాన్ని కార్పొరేషన్ ఆమోదించింది.

కార్పొరేషన్ సెట్ బాక్సు స్వాధీనం చేసుకొని దానిని పబ్లిక్ హాల్స్ గా మార్చుటకు మజిస్ కౌన్సిలరు గులాం ఘౌస్ ఖాన్ చేసిన ప్రతిపాదన పై వివాదం జరిగింది. ఈ ప్రతిపాదనను కమిషనర్ పరిశీలనకు పంపడానికి సమావేశ సభ్యులు నిర్ణయించారు. పాత హైదరాబాద్ నగరంలో పబ్లిక్ హాల్స్ నిర్మించవలసిన అవసరం ఉన్నట్టు మజిస్ సభ్యుడు అయూయూనుద్దీన్ పేర్కొన్నారు. ఈ విషయాన్ని కార్పొరేషన్ కమిషనర్ పరిశీలిస్తానని అన్నారు. సభ్యుడు శ్రీ యం రామ మతిరావు మాట్లాడుతూ మాటాడారు.

సైనిక అకాడమీలో ప్రవేశాలు

న్యూఢిల్లీ, నవంబర్ 29

డెహరాడూన్‌లోని భారత సైనిక అకాడమీలో 27వ బ్యాచ్‌కు సంబంధించిన కోర్సులో ప్రవేశాలు. 1968 జూలైనుండి ప్రారంభమవుతాయి. ఒక సంవత్సరం పాటు యీకోర్సు నిర్వహింపబడుతుంది.

భారత సైనిక అకాడమీలో ఉచితంగా శిక్షణ ఇస్తారు. తల్లిదండ్రుల లేక సంరక్షకుల ఆదాయం నెలకు రూ. 850/-లకు మించకుండా ఉన్న అభ్యర్థులకు ఆర్థిక సహాయం కూడ మంజూరు చేస్తారు.

ఇంజనీరింగ్ సిగ్నల్స్, ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజనీరింగ్, ఆర్మీ సర్వీసు (ఆహార తనిఖీ సంస్థ) కోర్సులలో శాశ్వత కమిషన్ మంజూరు చేయడానికి సంబంధించి కొన్ని ఖాళీలు ఉన్నాయి. వాటికి భారతీయులను నిలకు చేస్తారు.

తగిన ఇంజనీరింగ్ విద్యార్హతలుగల అభ్యర్థులకు శిక్షణశాలలో సెకండ్ లెఫ్టినెంటు హోదాలో శాశ్వతాధిక సర్వీసు కమిషన్ మంజూరు చేయబడుతుంది. అతర్వాత రెండు సంవత్సరాలకు నిబంధనలను అనుసరించి శాశ్వత కమిషన్ మంజూరు చేస్తారు.

సైనికవిద్యా కోర్సులో ప్రవేశ నిమిత్తం, లైబరిసెన్స్, స్టాటిస్టిక్స్, సమాజశాస్త్రం, భౌతికశాస్త్రం, రసాయనిశాస్త్రం, గణిత శాస్త్రం, మానసిక శాస్త్రంలో ఎం.ఎ లేదా ఎం.ఎస్.సి.లో గాని ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణులై ఉండాలి. అంతేగాక భౌతికశాస్త్రంలో డిగ్రీతో పాటు గణితశాస్త్రంలో ఉన్నత పాఠశాలలోగాని హైయర్ సెకండరీ పాఠశాలలోగాని కనీసం ఒక సంవత్సరం విద్యాయోగ్యతలోగాని 2-3 సంవత్సరాల లోపు వయస్సు కలిగి ఉండాలి.

ఇంజనీరింగ్ సిగ్నల్ ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజనీరింగ్ కోర్సులోను ఆర్మీ సర్వీసు ఆహార తనిఖీ కోర్సులోను ప్రవేశ కోరే అభ్యర్థుల వయస్సు 1968 జూలై 1వ తేదీనాటికి 20 సంవత్సరాలకుపైన 27సంవత్సరాలకు లోపుగా ఉండాలి. సైనిక విద్యాకోర్సులో ప్రవేశానికి అభ్యర్థుల వయస్సు, పైన తెల్పిన తేదీనాటికి 23 సంవత్సరాలపైన 27 సంవత్సరాలలోపు ఉండాలి.

భారతదేశంలో నివసించే అభ్యర్థులు 1968 జనవరి 31వ తేదీలోపుగాను, ప్రభుత్వ సర్వీసులో ఉన్నవారు 68 జనవరి 16వ తేదీ లోపుగాను విదేశాలలో ఉన్నవారు 68 జనవరి 31వ తేదీ లోపుగాను అదుపనట్లుదరఖాస్తులుపంపాలి.

సైనిక హెడ్ క్వార్టర్స్ ఎడ్యుకేషనల్ బ్రాంచి ఆర్.టి.ఐ 6 (ఎస్పి) (డి) న్యూఢిల్లీ 8, ఆర్.కె. పురం, కొత్త ఢిల్లీ-22 కార్యాలయం నుండి దరఖాస్తు ఫారాలు ఉచితంగా పొందవచ్చు. దరఖాస్తు ఫారాల నిమిత్తం పంపే విజ్ఞాపనపత్రాలలో వయస్సు, విద్యార్హతలు పాంకేతిక విద్యార్హతల వివరాలు తెల్పాలి. 23×10 సెంటీమీటర్ల సైజుగల స్వీయ చిరునామాతో స్టాంపులు లేని కవరును జతచేయాలి.

రాష్ట్రంలో నాలుగు పెద్ద బియ్యం మిల్లుల ఏర్పాటుకు నిర్ణయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 29

జపాన్ సహాయంతో రాష్ట్రంలో నాలుగు పెద్ద బియ్యం మిల్లులను నెలకొల్పాలని భారత ఆహార సంస్థ నిర్ణయించింది.

ఈ మిలులను అత్యంత అధునాతనమైన యంత్రతంత్రాలతో నెలకొల్పుతారు. దేశంలో ఇటువంటివి పది మిల్లులను నెలకొల్పాలని ఈ సంస్థ నిర్ణయించింది. వాటిలో నాలుగింటిని మన రాష్ట్రంలో నెలకొల్పుతారు.

ఈ మిలులను ఎక్కడెక్కడ నెలకొల్పుతారనేది ఇంకా నిర్ణయం కాలేదు.

దంత వైద్యుల చటం

హైదరాబాద్, నవంబర్ 29

ఆంధ్రప్రదేశ్ దంతవైద్యుల మండలిలో తమ పేర్లు నమోదుచేయించుకొని వారు పేర్లు నమోదుచేయించి చాలాకాలమైన తర్వాత రిజిస్టేషన్ సర్టిఫికెట్టును పునరుద్ధరణ చేయనివారూ, 1949 వ సం. దంతవైద్యుల చట్టానికి వ్యతిరేకంగా రాష్ట్రంలో దంతవైద్యాని నిర్వహిస్తున్నట్లు తెలుస్తున్నది. 1948వ సం. దంతవైద్యుల చట్టంలోని 47వ సెక్షన్ అనుసరించి దంతవైద్యుల మండలిలో పేరు నమోదుచేయని వ్యక్తులు దంతవైద్య నిర్వహించిన పక్షంలో మొదటి పాలిచేసిన నేరానికి నిందితునికి రు. 500 లు జరిమానా విధిస్తారు. అతర్వాత అదేవిధంగా నేరాలుచేసినప్పుడు రెండేళ్ల జైలు శిక్షగానీ రు. 1000ల జరిమానా గానీ రెండు శిక్షలుగానీ విధించబడుతుందని ప్రభుత్వం విన్న ఒక ప్రకటన ద్వారా తెలియచేసింది.

ఈ చట్టాన్ని అనుసరించి. రిజిస్టరు చేయడానికి సంబంధించి భారత దంతవైద్య మండలి గుర్తించని కొన్ని దంతవైద్యవిద్యార్హతల పేరును పైన పేర్కొన్నట్లయితే తమ పేర్ల తర్వాత ఉపహరించరాదు. అవిధంగా చేయడం నేరంగా పరిగణించడం జరుగుతుంది.

పళాలంలో రిమ్యూనరేషన్ ఫీజు తెల్లించనందున పేరు తీసివేయబడిన కారణంగా తమ రిజిస్ట్రేషను సర్టిఫికెటును అప్పగించిన దంతవైద్యులకు జరిమానా రూపంలో శిక్ష విధించబడుతుంది. ఈ జరిమానా నెలకు రూ. 50 చొప్పున ఉండవచ్చు.

రిజిస్టరుచేయకుండా దంతవైద్యం సాగిస్తున్న వైద్యులు తమకు అందుకు అర్హతవున్న సమయంలో ఆంధ్రప్రదేశ్ దంతవైద్యుల మండలిలో తమ పేర్లను నమోదు చేయించుకోవాలి లేగడ రిజిస్టరు చేయించుకొని సర్టిఫికెటును రిమ్యూనరేషన్ చేయించుకొనని దంతవైద్యులు వాటిని తక్షణమే రిమ్యూనరేషన్ చేయించుకోవాలి.

నెయ్యి అమ్మకం ఏర్పాట్లు

హైదరాబాద్, నవంబర్ 29

దిగువ పేర్కొన్న ప్రదేశాలలో పోలు బారాలు తప్ప అన్ని రోజులలోనూ ఉదయం 9.00 నుంచి 11.00 గంటల వరకు తిరిగి సాయంత్రం 3.00 గంటల నుంచి 6.00 గంటల వరకు మిల్క్ ప్రాజెక్టు వారు నెయ్యి అమ్ముతారు.

రాజ్ కోట్ పాలబార్డు కార్యాలయం ఎడిక్ బాగ్ రోడు, సికింద్రాబాద్ కార్యాలయం, ఎన్.టి.పి.సి. కార్యాలయం ఆనుసంధాన భవనం ముషీరాబాద్, జీడిమెట్ల పాల అమ్మకం కేంద్రం, సికింద్రాబాదు పాల అమ్మకం కేంద్రం, సికింద్రాబాదు.

సికింద్రాబాదు పాల ప్లాంటులో 7-2 772 నెంబరు ఇంటి ప్రక్కన, చిక్కడపల్లి పోస్టాఫీసుకు ఎదురుగా పాల విక్రయ కేంద్రం సమీప లోకూడా నెయ్యి అమ్మకానికి ఏర్పాటుజరగాలి.

రాష్ట్రంలో చెరుకుపంట రెండవఅంచనా నివేదిక

హైదరాబాద్, నవంబర్ 29

ఆంధ్రప్రదేశ్‌లో 1967 సంవత్సరం నెలాఖరుకాటికి 2.22.800 ఎకరాల విస్తీర్ణంలో చెరకుసాగుచేసినట్లు అంచనా. శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, అనంతపురం, చిత్తూరు, నిజామాబాదు, మెదక్ జిల్లాలలో గతంకు విస్తారంగా పండిస్తారు. చెల్లించారలు అధికంగా సాగుచేస్తే విశాఖపట్నం జిల్లాలో ఈ యేడాది పంట విస్తీర్ణం పెరిగినట్లు తెలుస్తున్నది. ఈ కారణం వల్లనే కాకినాడ చక్కెర ఫ్యాక్టరీలు క్రషింగ్ శక్తి పెరగడం వల్ల కూడా పశ్చిమగోదావరి జిల్లాలో విస్తీర్ణం హెచ్చింది. అనంతపురం చిత్తూరు, కడప జిల్లాలలో దినికి తెల్లంగా అదిపరలు, అనుకూలమైన రుతుపవనస్థితులు కారణాలు. నీటిపారుదల పథకాలు సరిగా పనిచేయకపోవడం వల్ల శ్రీకాకుళం జిల్లాలో విస్తీర్ణం తగ్గింది. నిజామాసాగర్ నుంచి నీటి సరఫరా సక్రమంగా లేనందున నిజామాబాదు జిల్లాలో తక్కువ విస్తీర్ణంలో ఈ సంటు వేశారు. పశ్చిమ జిల్లాలో వర్షాలు పడనందున ఇతర పంటలు వేయడంవలన కృష్ణా జిల్లాలో పంట విస్తీర్ణం తగ్గింది.

ప్రజావాణి

పీజుల హెచ్చింపు: విద్యార్థుల ఆందోళన

అయ్యా!

ఈసంవత్సరం తెలంగాణా ప్రాంతంలో విద్యార్థుల అల్లరులు, కాలేజీ బహిష్కరణలతో అరాజకమైనవి. స్కూలు పిల్లలు చెల్లించే బోధనా రుసుములను పెంచారు. నెలకు 88 పైసలు మాత్రమే ట్యూషనుఫీజుతెల్లిస్తూవచ్చిన తొమ్మిదో తరగతి విద్యార్థి యిప్పటి ఉత్తరువుల ప్రకారం నెలకి ఆరురూపాయలు తెల్లించాలి అలాగే పది, పదకొండో తరగతుల విద్యార్థులు వరుసగా ఆరున్నర పీడు రూపాయలు తెల్లించాలి. ఈ హెచ్చింపు విద్యా సంవత్సరం ఆరంభం నుంచి అనగా జూన్ '67నుంచి అమలోకి వచ్చినట్లు ప్రభుత్వ ప్రకటనలో ఉంది. ఇది విద్యార్థుల ఆందోళనకు కారణం. ఈ హెచ్చింపు రేటును సగానికి తగ్గించినట్లు. తగ్గించినరేట్లు అక్టోబర్ నుంచి అమల్లోకి వచ్చినట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు)

ఫీజుల హెచ్చింపు నిలైనదేవాళిలనే ఆందోళన పరిశీలనకు తీసుకుంటే "ఫీజులు పెంచడ మేమిటి? ఉన్న వాటినే రద్దుపరచకా?" అటాడు పామరుడు. అలా అనడానికి అటువంటి అవకాశాలు కలిగించింది యీ ప్రభుత్వమే. పది రూపాయల లోపు శిస్తు తెల్లించే చిన్న కారు రైతులకు శిస్తు మినహాయింపు ప్రకటించిన ప్రభుత్వమే చిన్నచిన్న తరగతుల్లో చదివే చిన్నారి బాలలలోధరా రుసుములను పెంచి వేసింది.

మన దేశంలో విద్యార్థులకు నెలవులో ఏదో ఒక పని చేసుకుని డబ్బు సంపాదించే అవకాశాలు లేవు. చదువు పూర్తై ఉద్యోగం దొరికే వరకు విద్యార్థుల బాధాన్ని తలిదండ్రులే వహించవలసిఉంది. విద్యార్థుల ఫీజులు పెంచడం వల్ల ఆర్థికంగా బాధపడే తల్లిదండ్రులు జరవవలసిన ఆందోళనకు బదులు విద్యార్థుల ఆందోళనలు ప్రారంభించారు ఇది మరీ విడ్డూరం! విద్యార్థులు ఆందోళనలు జరిపి ఏం సాధించారు? మునిసిపాలిటీలై ట్రమ్ బద్దలు గొట్టి వీధులన్నీ చీకటి ప్రాంతాలుగామార్చివేశారు. ఆర్ టి సి. బస్సుల మీద రాళ్ళు వర్షం కురిపించి ప్రయాణీకుల ప్రాణాలతో చెలగాటాలాడారు. రైలు పట్టాలమీద బైటాయించు పమ్మెలుపేసి ఎ.పి రెడ్ గిలో యిబ్బందులు కలగజేశారు కొట్టూ హోటళ్ళు మూసివేయించి ప్రజాజీవనాన్ని స్తంభింపజేశారు. ప్రభుత్వ కార్యాలయాలలో దూరి అధికారులను "మైరాప్ లు జరిపి అరాజకాన్ని సృష్టించారు. కాలిభద్రతల నిమిత్తం పోలీసువారు కలగ జేసుకొని తమ మీద చెయ్యి జేసుకునేవరకు వీర విహారం సాగించారు. చివరకు చచ్చినప్పుడల్లా ఆందోళనలు చిరమించారు. విజృంభించినప్పుడల్లా భయాందోళనలు కలిగించారు. ఇటు చదవా పోయింది. అటు సమాజంలో వారున్న పరపతి మటగలసింది. ఇది ఇలా ఎందుకు జరిగింది? సత్యాగ్రహం ప్రత్యేక్షరం వంటివి గ్రహించుకునే వయస్సు ఇంకా వారికి రాలేదు. దాన్ని ప్రయోగించే పరిపక్వత వారికి లేదు. ప్రత్యేక్షరం ప్రయోగించేటప్పుడు ఉపయోగించే సమర్థత వారికి లేదు. అనుభవం లేదు. అనుభవజ్ఞులు ఎటువంటి దుస్థితి కలుగుతుందో పెద్దలు చెప్పినప్పుడు వారికి అర్థం కాదు. అనుకూలమైన రుతువర్తనస్థితులు కారణాలు. నీటిపారుదల పథకాలు సరిగా పనిచేయకపోవడం వల్ల శ్రీకాకుళం జిల్లాలో విస్తీర్ణం తగ్గింది. నిజాంసాగర్ నుంచి నీటి సరఫరా సక్రమంగా లేనందున నిజామాబాదుజిల్లాలో తక్కువ విస్తీర్ణంలో ఈ సంటు వేశారు. పశ్చిమ జిల్లాలో వర్షాలు పడనందున ఇతర పంటలు వేయడంవలన కృష్ణా జిల్లాలో పంట విస్తీర్ణం తగ్గింది.

బాధల మీద ఎటువంటి దౌర్జన్య కాండ జరిపిన పాత్రతు కాలేదు. ఇది విద్య వల్ల వారికి అబ్బిన సంస్కారం. వారి ఉపాధ్యాయుల పుణ్యం. వారి పాఠశాలల అదృష్టం. ఇక నైనా బాధవిద్యార్థులు తమ ఆందోళనలు విరమింపుకుంటే అందరు సంతోషిస్తారు.

జి. వెంకట రామారావు

దోమకొండ

* * *

స్త్రీలకు ప్రత్యేక గ్రంథాలయాలు

అయ్యా!

ఈ నాడు పత్రికా రంగంలో ప్రపంచకు కాంబూలం వస్తున్నదని చెప్పుకోవడం మన స్త్రీ జాతికే గమనార్హం. అంతే గాదు నేటి ఆధునిక యుగంలో పురుషునితో పాటు సర్వ సమానమైన కార్యతలు, అర్హతలు, స్వేచ్ఛ స్త్రీలు స్వీకరిస్తున్నారు. నేటి నివిధ రంగంలో సాంకేతిక నిపుణులుగా కూడా పైకి వస్తున్నారంటే నేటి మహిళాలోకం ఎంత ప్రగతిని పొందించిందో అర్థమవుతుంది. వివిధ భారతీయ భాషల్లో మెచ్చుకోతగ్గ పాండిత్య కృషిచేస్తున్న మహిళలున్నారు. స్త్రీలు ఈవిధంగా అన్ని రంగాలలో ముందంజవేయుట ముదావహము కాని ప్రతిచోట విరివిగా స్త్రీల

శ్రీశైలం ధర్మకర్తల బోర్డు అధికారాలు పెంచాలని విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, నవంబర్ 29

శ్రీశైలం దేవస్థానం ధర్మకర్తల బోర్డునకు తిరుపతి తిరుమల దేవస్థానం బోర్డుకుగల అధికారాలను సంక్రమింపచేయాలని శ్రీశైలం దేవస్థానం ధర్మకర్తలబోర్డు చైర్మన్ శ్రీ కె.వి. తిమ్మారెడ్డి నేడు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసారు.

బోర్డు తరపున యీ మేరకు ముఖ్యమంత్రికి ఒక విజ్ఞాపన పత్రం సమర్పించామని శ్రీ తిమ్మారెడ్డి నేడు విలేఖరులకు చెప్పారు. ఈ అంశాన్ని ఉదారంగా పరిశీలించగలమని ముఖ్యమంత్రి చెప్పారనికూడా ఆయన వెల్లడించారు.

సుమారు మూడు నెలల క్రితం నియమించబడిన యీ బోర్డు ప్రస్తుత నిబంధనావళి కిందవున్న ఆంక్షలవల్ల మరుగుగా పనిచేయలేక పోతున్నదని ఆయన చెప్పారు.

శ్రీశైలం దేవస్థానానికి ప్రతీసారి 40 లక్షల రూపాయల ఆదాయం ఉన్న వృద్ధికి దానిని ప్రభుత్వం వెయ్యిరూపాయలలోపు ఆదాయం గల దేవస్థానంగానే పరిగణిస్తున్నదని శ్రీ రెడ్డి అన్నారు.

అందువల్లనే దేవస్థానం ధర్మకర్తల బోర్డుకు 60 వేల రూపాయల వరకు గల పనులను మంజూరుచేసే అధికారం ఇవ్వాలి. అసిస్టెంటు ఇంజనీర్ కు 25 వేల రూపాయల పనులకు సాంకేతికంగా మంజూరు చేసే అధికారం ఇవ్వాలని ఆయన అన్నారు.

ధర్మకర్తల బోర్డులో సంప్రతించి దేవస్థానం బోర్డు చైర్మన్ కొందర్లు సిలవడానికి, వాటిని ఆమోదించడానికి, దేవస్థానం సిబ్బందిని నియమించడానికి కూడా అధికారం ఇవ్వాలని శ్రీ కె.వి. రెడ్డి అన్నారు.

దేవస్థానం బోర్డు పుస్తకాలు, విరులు, నిర్దిష్టంగా పేర్కొనవాలని, శ్రీశైలం టోర్నమెంట్ రోడ్డును ప్రభుత్వం తీసుకోవాలని ఆయన అన్నారు

దేవస్థానం ప్రాంతానికి డ్రైయినేజి పథకం మంజూరు చేయాలని శ్రీశైలానికి కొత్త బస్సురూట్లు మంజూరుచేయాలని కూడా ఆయన కోరారు.

శృంగేరీపీఠాధిపతి జగద్గురు శంకరాచార్యులు, డిసెంబర్ 18 వ తేదీన శ్రీశైలం దేవాలయాన్ని సందర్శించి, అక్కడ మూడు రోజులు బస చేస్తారని, శ్రీ తిమ్మారెడ్డి తెలియజేశారు.

ఇటీవల శ్రీశైలం ప్రాముఖ్యం ఎక్కువైనదని, లక్షల కొలది యాత్రికులు, శివుని దేవాలయాన్ని, మల్లికార్జునస్వామిని సందర్శిస్తున్నారని తెలియజేశారు.

శివరాత్రి ఉత్సవ సమయంలో యాత్రికుల సంఖ్య మరీ ఎక్కువ కావడం వలన, యాత్రికుల సౌకర్యార్థమై ఆదనపు వసతులను నిర్మిస్తున్నట్టు ఆయన చెప్పారు.

వంద్రుఎళరాలకు పైగా, దేవస్థాన ప్రాంతంగా ఏర్పాటు చేయడానికై ఒక బృహత్పథకాన్ని తయారు చేశారని ప్రభుత్వ ఆమోదం లభించడమే తరువాయి అని అన్నారు.

ఈ దేవస్థానం సంవత్సర కాలపు నలభై లక్షలు ఉన్నదని, ముందుముందు ఇంకా ఎక్కువ కావచ్చునని అన్నారు.

నాట్య విద్యాలయ విద్యార్థులకు యోగాసనాల బోధన

హైదరాబాద్, నవంబర్ 29

యోగాసన రత్న శ్రీ యశ్వంత్ నిష్ణాతుడు ఈ సంవత్సరం ఆగస్టు 30 నుండి రవీంద్ర భారతిలో ఆంధ్రప్రదేశ్ నాట్య సంఘం నిర్వహిస్తున్న నాట్య విద్యాలయ విద్యార్థులకు విద్యార్థినులకు యోగాసనాలు, సూర్య నమస్కారాలు బోధించారు.

పెండ్లికన్న ముందు

పెండ్లితరువాతనైనా మీ పిల్లలకు శారీరక సంబంధమైన గుప్తరోగములు వచ్చినయెడల తన సంవత్సరముల అనుభవమును, పరిశోధనమును పొందిన డా॥ బోహన్ (GOVT. REGD.) గారిని సంప్రదించి క్రొత్త యౌవనమును పుష్టిని పొందగలరు. మీకెట్టి సందేహము అవసరములేదు. బొవరములతోపాటు విద్యుత్ యంత్రములతోగూడా చికిత్స ఆరుబయటనుండు. చికిత్స విషయములు రహస్యముగా నుంచబడును. సంప్రదించు వేళలు ఉదయం గం॥ 9 నుండి రాత్రి 9.

కపూర్ మెడికల్ హాల్
మొఘల్ రంజాహి రోడ్,
మోజంజాహి మార్కెట్ తర్వ,
హైదరాబాద్ ఫోన్: 52237

క్వాసారుల నుండి "ఎక్స్-రే" కిరణాలు

న్యూయార్క్, నవంబర్ 29

సుదూర లోతులలోని క్వాసారుల నుండి అదృశ్య ఎక్స్‌రే కిరణాలు ప్రసరిస్తున్నట్టు శాస్త్రజ్ఞులు కనుగొన్నారు.

ఈ మహా విశ్వంలోని అద్భుతాలలో క్వాసార్ ఒకటి. ఇవి ఎన్నటినుండి ఉన్నవో ఊహకు అందదు. ఇవి అత్యంత శక్తిమంతమైన సుదూర అంతరిక్షంలో ఉండేవని పలువురు ఖగోళ శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

ఇప్పుడు అమెరికన్ శాస్త్రజ్ఞులు తొలిసారిగా ఒక క్వాసార్ (క్వాసీ-స్టెలార్ రేడియో స్టార్స్) ని పట్టారు. ఇది ఎక్స్-రేలను జనింపజేస్తుంది. నిజానికి ఎక్స్-రేలను జనింపచేసే వాటిలో కెల్లా ఇది శక్తివంతమైనది.

ఇంతకు పూర్వం, క్వాసార్, వాటి నుంచి వచ్చే రేడియో తరంగాల వల్లగాని శక్తిమంతమైన టెలిస్కోపుల సహాయంతో చూడగల వాటికాంతివల్లగాని మాత్రమే కనిపెట్టబడేవి.

వైట్ శాండ్స్ (న్యూమెక్సికో) నుంచి ప్రయోగించిన ఒక రాకెట్ లోని శాస్త్రపరికరాల సహాయంతో ఈ అదృశ్య ఎక్స్-రేలను కనిపెట్టడం జరిగింది. ఈ రాకెట్ భూ వాతావరణంపైకి వెళ్లింది. భూగోళ శాస్త్రజ్ఞులు ఈ క్వాసార్ ని 3-ఎ-273 అని పేరు పెట్టారు.

ఈ రాకెట్ భూ వాతావరణం పైకి వెళ్ళి తిరిగి వచ్చే ప్రయాణంలో ఒక పెద్ద నక్షత్ర మండలం నుంచి ఎక్స్‌రే రేడియేషన్ వస్తున్నట్టు గమనించింది. ఈ నక్షత్ర మండలానికి ఎ.-87 అని పేరు పెట్టారు. ఆకాశంలో మూడు ప్రాంతాలలో ఎలాంటి వస్తువులుగానీ ఈ రాకెట్ కి కనపడలేదు.

ఈ ప్రయోగం నిర్వహించిన వాషింగ్టన్ నగరంలోని అమెరికా నౌకాదళ రిసెర్చి లేబరేటరీకి చెందిన డాక్టర్ హెర్బర్, ఫ్రీడ్‌మన్, స్కోర్, ఎక్స్, ఆర్-1 అనే ఒక నక్షత్రం నుంచి వచ్చే రేడియేషన్ కంటె క్వాసార్ నుంచి వచ్చిన రేడియేషన్ వెయ్యి వంతు మాత్రమే పెద్దదిగా ఉన్నది. ఇంతకు ముందు శక్తివంతమైన ఎక్స్‌రే ఎమిటర్ స్కోర్ ఎక్స్. ఆర్. 1

అయితే 3సి-273 క్వాసార్ 150 కోట్ల కాంతి సంవత్సరాల దూరంలో ఉండగా స్కోర్ ఎక్స్. ఆర్-1 500 కాంతి సంవత్సరాల దూరంలో మాత్రమే ఉన్నది. కనుక క్వాసార్ రేడియేషన్, స్కోర్ ఎక్స్. ఆర్-1 రేడియేషన్ కంటె సుమారు 100 కోట్ల రెట్లు అధికంగానూ ఎం.-87 కంటె 500 రెట్లు శక్తివంతంగానూ ఉన్నదని డాక్టర్ ఫ్రీడ్ మెన్ అన్నారు.

ఈ సమస్త విశ్వం ఎక్స్-రే రేడియేషన్ లో నిండి ఉన్నదనీ, అదిలో ఒక అగ్నిగోళం పేలగా దానినుంచి ఇప్పటి శాశ్వత విశ్వం సృష్టి అయిందనీ, ఈ పేలుడు నుంచి మిగిలినదే ఈ రేడియేషన్ అనీ శాస్త్రీయ సిద్ధాంతాన్ని ఇప్పుడు కనిపెట్టిన విషయాలు బలపరుస్తున్నాయని ఆయన చెప్పారు.

అదిలో "పెద్ద అగ్నిగోళం పేలింది" అనే ఈ సిద్ధాంతం ప్రకారం ఆ పేలుడు నుంచి చిమ్మిన పదార్థం 1000 కోట్ల సంవత్సరాల నుంచి విస్తరణం చేస్తూ నక్షత్రాలుగానూ నక్షత్ర మండలాలుగానూ తీర్చిదిద్దాయి.

జర్మనీ సరఫరాలతో ముద్రణాలయాల ఒప్పందంపై ఏర్పాటు

న్యూఢిల్లీ, నవంబర్ 29

మన దేశానికి జర్మనీ బహుమతిగా ఇచ్చిన మూడు ముద్రణాలయాలను యేర్పాటు చేయటానికి సంబంధించిన అరవ అనుబంధ ఒప్పందంపై ఇక్కడ సంతకాలు జరిగాయి. పాఠశాల పుస్తకాలను ముద్రించటానికి ఈ ముద్రణాలయాలు వినియోగపడుతాయి. ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీ ప్రభుత్వం తరపున ఆ దేశపు రాయబారి శ్రీ బరాన్ డి. బావ్ మిర్బాక్, భారత ప్రభుత్వం తరపున విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ప్రేమ్ కిర్పాల్ ఆ ఒప్పందంపై సంతకాలు చేశారు.

ఈ ముద్రణాలయాలలో అక్షరాలు కూర్చుటానికి, ముద్రించటానికీ, పుస్తకాలు బైండ్ చేయటానికి మొదలైన పనులకు అధునాతన యంత్రాలు పరికరాలు వున్నాయి. మైసూర్, భువనేశ్వర్, చండీగఢ్ లో ఈ మూడు ముద్రణాలయాలను ఏర్పాటు చేస్తారు. వివిధ భాషలలో పాఠశాలలో వినియోగించే పాఠ్యగ్రంథాలను, విద్యకు సంబంధించిన ఇతరమైన పాటిని ముద్రించటానికి ఈ ముద్రణాలయాలు వినియోగపడుతాయి.

కమలా నెహ్రూ ఆర్ట్ సెంటర్ అధ్వర్యాన సుమతి నృత్యప్రదర్శన

హైదరాబాద్, నవంబర్ 29

మహిళలు బాలల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న కమలా నెహ్రూ ఆర్ట్ సెంటర్ అధ్వర్యాన గత 26వ తేదీన రవీంద్ర భారతిలో శ్రీమతి సుమతి కౌశల్ నృత్య ప్రదర్శన ఇచ్చారు.

విద్యామంత్రి శ్రీ టి. వి. రామారావు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఆర్ట్ సెంటర్ వారు ప్రచురించిన కానుకను మంత్రి ఆవిష్కరించారు.

వృత్తి కళలను ప్రోత్సహిస్తున్న కమలా నెహ్రూ ఆర్ట్ సెంటర్ కృషిని మంత్రి ప్రశంసించారు.

కమలా నెహ్రూ ఆర్ట్ సెంటర్ ద్వారా మహిళల సంక్షేమానికి, బాలల విద్యాభివృద్ధికి ఆర్ట్ సెంటర్ గౌరవ కార్యదర్శిని శ్రీమతి కె. కమలాదేవి, గౌరవ అధ్యక్షురాలు శ్రీమతి హేమలతా రాయణరావు చేస్తున్న కృషిని శ్రీ రాఘవులు శ్లాఘించారు.

శ్రీమతి సుమతి కౌశల్ "నృత్య శిఖర" సంస్థ వ్యవస్థాపకురాలు. డైరెక్టర్ కూచిపూడి, భరత నాట్యాలలో శ్రీమతి సుమతి సుప్రసిద్ధురాలు.

ప్రాచీన నృత్యరీతుల పునరుజ్జీవనానికి ఎంతమాత్రం భంగం కలగకుండా ఆధునిక శాలామగుణంగా నృత్యప్రదర్శన చేసినందుకు శ్రీమతి సుమతి కౌశల్ నైపుణ్యాన్ని శ్రీ రాఘవులు ప్రశంసించారు.

చైనాకు ప్రాతినిధ్య కల్పనకు జనరల్ అసెంబ్లీ నిరాకరణ

ఐక్యరాజ్యసమితి, నవంబర్ 29 (పి.టి.ఐ)

ఐక్యరాజ్యసమితి నుండి మింటూన్ చైనాను బహిష్కరించి దాని స్థానే కమ్యూనిస్టు చైనాకు ప్రాతినిధ్య కల్పించాలనే అల్బేనియా తీర్మానం మరోసారి జనరల్ అసెంబ్లీలో నిన్న త్రోసిపుచ్చినది.

ఆతీర్మానానికి అనుకూలంగా 46 వోట్లు రాగా వ్యతిరేకంగా 57 వోట్లు వచ్చాయి. 17 దేశాలు అసలు వోటింగ్ లో పాల్గొనలేదు. గతసంవత్సరం ఇదే విధంగా కోరుతూ అల్బేనియా ప్రవేశపెట్టిన తీర్మానానికి 46 వోట్లు రాగా ఈసంవత్సరం 45 మాత్రమే వచ్చాయి.

ఐక్యరాజ్యసమితిలో చైనాకు ప్రాతినిధ్యం కల్పించే విషయాన్ని పరిశీలించాలంటే మూడింట రెండువంతుల మెజారిటీ అవసరమని అమెరికా అంతకు ముందు చేసిన ప్రతిపాదనకూడా జనరల్ అసెంబ్లీ ఆమోదించింది. అమెరికా ప్రతిపాదనకు అనుకూలంగా 69 వోట్లు ప్రతికూలంగా 48 వోట్లు వచ్చాయి. నలుగురు ప్రతినిధులు అసలు వోటింగ్ లో పాల్గొనలేదు.

కమ్యూనిస్ట్ చైనాకు ప్రాతినిధ్యం కల్పించాలనే తీర్మానానికి లోగడ వలెనే అనుకూలంగానూ, అమెరికా ప్రతిపాదనకు వ్యతిరేకంగానూ ఇండియా వోటు చేసింది.

కొన్ని దేశాల మద్దతును పెకింగ్ కోల్పోయినట్లు జనరల్ అసెంబ్లీలో వ్యక్తమైనది. చైనాకు సభ్యత్వం ఇవ్వాలనే తీర్మానానికి ఇంతవరకూ అనుకూలంగా వోటుచేస్తూ వచ్చినవుగా ఈసారి అసలు వోటింగ్ లో పాల్గొనలేదు. ఇంత వరకూ వోటింగ్ లో పాల్గొనకుండా ఉన్న బోట్స్వానాబాద్ దేశాలు ఈ సారి అల్బేనియా తీర్మానానికి వ్యతిరేకంగా వోటుచేస్తూ వచ్చిన ఈ వైదారీ లిబియాలు ఈసారి తటస్థంగా ఉన్నాయి. చైనాకు సభ్యత్వం కల్పించడానికి వ్యతిరేకంగా గత సంవత్సరం వోటుచేసిన సౌదీ అరేబియా ఈసారి అసలు వోటింగ్ లో పాల్గొనలేదు.

చైనాకు సభ్యత్వం కల్పించే విషయాన్ని పరిశీలించడానికి ఒక కమిటీని ఏర్పాటుచేయాలనే ఇటలీ తీర్మానాన్ని కూడా జనరల్ అసెంబ్లీ త్రోసిపుచ్చింది

చింతపల్లి సమితిలో అనావృష్టి పరిస్థితి

చింతపల్లి నవంబర్ 29

దేవరకొండ తాలూకా చింతపల్లి పంచాయితీ సమితి సర్వసభ్యసమావేశము అధ్యక్షులు శ్రీ సి. పుల్లారెడ్డి అధ్యక్షతన గత గురువారం జరిగినది. సమితిలో వివిధ కార్యక్రమాలపై జరిగిన ప్రగతి గూర్చి సమీక్షించిన తరువాత సమితి ప్రాంతమంతటనూ అనావృష్టి వలన పంటలు పూర్తిగా దెబ్బతినిపోయిన విషయాన్ని ముఖ్యంగా ఆముదం పంటలు పూర్తిగా దెబ్బతినడం వలన కరువు పరిస్థితి ఏర్పడే సూచనలున్నవని పలువురు సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తీకరించారు. అహోరాత్రాలు శ్రమించి సరఫరా చేయవలసినదిగా మంచినీటి బావుల మరమ్మత్తులకు గాను కొంత ప్రత్యేక నిధి కల్పించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించారు. పశువులు బాయిలాబాయిదా చేయవలసినదిగా భూమిశిస్తును మాఫీ చేయవలసినదిగా కూడా ప్రభుత్వాన్ని కోరారు.

ఈ సమావేశంలో నూతనంగా ఎన్నికైన కుర్మపల్లి సర్పంచ్ శ్రీ కె. ఆంజనేయులు ప్రమాణ స్వీకారము చేసారు.

దేవరకొండ తహశీల్దార్ శ్రీ అంజయ్య విధాన సభ సభ్యులు శ్రీ పి. గోవర్ధన్ రెడ్డి పాల్గొనిరి.

ఏ.సి.సుబ్బారెడ్డి మృతికి నెల్లూరు మునిసిపాలిటీ సంతాపం

నెల్లూరు నవంబరు 29 (పి.టి.ఐ)

మొన్న ఇక్కడ జరిగిన నెల్లూరు మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో ఏ.సి. సుబ్బారెడ్డి మృతిపట్ల సంతాపాన్ని ప్రకటిస్తూ తీర్మానించారు. నెల్లూరు మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ గా సుబ్బారెడ్డి 30 సంవత్సరములు పని చేశారు. మున్సిపల్ చైర్మన్ శ్రీ ఎ వెంకట రెడ్డి సమావేశానికి అధ్యక్షత వహించారు.

బెంగాల్, పాండిచేరి రాష్ట్రాలలో రద్దుచేసిన గవర్నర్ల చర్యలను సమర్థించడానికై, కమ్యూనిస్టులు ప్రతిపాదించిన తీర్మానం సమావేశంలో వీగిపోయినది. తీర్మానానికి ప్రతికూలంగా 26 ఓట్లు వస్తే అనుకూలంగా ఏడు ఓట్లు మాత్రమే వచ్చాయి.

వచ్చే జూన్ నుండి మచిలీపట్నంలో మహిళాకళాశాల స్థాపన

మచిలీపట్నం, నవంబర్ 29 (పి.టి.ఐ)

వచ్చే విద్యా సంవత్సరం నుండి ఇక్కడ మహిళా కళాశాల ప్రారంభమవుతుందని శాసన సభ్యుడు శ్రీ పి. లక్ష్మణరావు మొన్న ఇక్కడ వెల్లడించారు. మచిలీపట్నంలో మహిళా కళాశాల నెలకొల్పడానికి ప్రజల నుండి రెండు లక్షల రూపాయల మేరకు విరాళాలను సేకరించడ మవుతుందని ఆయన తెలిపారు.

ఈ కళాశాలకు పెయింట్ మేరీస్ లేడీస్ సైన్స్ కాలేజీ అని నామకరణం చేయడమవుతుంది. మచిలీపట్నంలో మూడు బాలుర కాలేజీలు ఉన్నవి. మహిళల కోసం ప్రత్యేకంగా ఈ కాలేజీని ఏర్పాటు చేస్తున్నారు.

ప్రజోపయోగ సర్వీసులు

హైదరాబాద్ నవంబరు 29

రాష్ట్రంలో ఇసుక, ఉక్కు పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక వివాదాల చట్టం నిమిత్తం 1967 డిసెంబరు 28వ తేదీ నుంచి మరో ఆరు నెలల వరకు ప్రజోపయోగ సర్వీసుగా ప్రకటించింది.

పదవ రకానా పరిశ్రమకు పారిశ్రామిక వివాదాల చట్టం నిమిత్తమై రాష్ట్ర ప్రభుత్వం వచ్చే డిశంబరు 16 నుంచి మరో ఆరు నెలల పాటు ప్రజోపయోగ సర్వీసుగా ప్రకటించింది.

పట్టభద్రుల నియోజక వర్గం వోటర్ల జాబితా ప్రకటన

హైదరాబాద్, నవంబర్ 29

కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయించిన కార్యక్రమం ప్రకారం, ఆంధ్రప్రదేశ్ సర్కార్స్ ప్రాంతంలోని శాసనమండలి పట్టభద్రులు, ఉపాధ్యాయుల నియోజక వర్గాలకు సంబంధించిన వోటర్ల జాబితాలను ముసాయిదా రూపంలో 1967 డిసెంబరు రవ తేదీన ఆయా వోటర్ల రిజిస్ట్రేషను అధికారులు ప్రకటిస్తారు. అటి అధికారుల జాబితా సర్కార్స్ ఉత్తర ఉపాధ్యాయుల నియోజక వర్గం, సర్కార్స్ ఉత్తర పట్టభద్రుల నియోజకవర్గాలకు - చిత్తూరు, చిత్తూరు కలెక్టరు పర్సనల్ అసిస్టెంటు నిర్కార్స్ సెంట్రల్ పట్టభద్రుల నియోజకవర్గం, సర్కార్స్ సెంట్రల్ ఉపాధ్యాయుల నియోజకవర్గాలకు:- తూర్పు గోదావరి కలెక్టరు పర్సనల్ అసిస్టెంటు 3. సర్కార్స్ దక్షిణ పట్టభద్రుల నియోజకవర్గం, గుంటూరు ఉపాధ్యాయుల నియోజకవర్గాలకు - గుంటూరు కలెక్టరు పర్సనల్ అసిస్టెంటు 4. కృష్ణా ఉపాధ్యాయుల నియోజకవర్గానికి, కృష్ణా కలెక్టరు పర్సనల్ అసిస్టెంటు ఈ అధికార్లు తమ కార్యాలయాలలో ఓటర్ల పటికల పట్టికను పరిశీలవార్గం అట్టి పెడతారు. అయిదవ నెంబరు ఫారంలో వోటీనును కూడా పెడతారు. నియోజక వర్గంలోని తాలూకా కార్యాలయాలలో కూడా యీ ప్రకారం చేస్తారు. ఓటర్ల జాబితాలలో చేర్పులు, మార్పులకు సంబంధించిన క్లెయిములను, అభ్యంతరాలను కోరుటకే యీవిధంగా ఓటర్ల ప్రాథమిక జాబితాలను ప్రకటించడం జరుగుతున్నది.

పట్టభద్రుల నియోజకవర్గం ఓటర్ల జాబితాలో పేరు చెర్పించ దలుచుకున్న వారు 18వ నెంబరు ఫారంలోను, ఉపాధ్యాయుల నియోజకవర్గంలో పేరు చేర్పించ దలచుకున్న వారు 9వ నెంబరు ఫారములో దరఖాస్తులు దాఖలు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ ఫారాలు ఓటర్ల రిజిస్ట్రేషను అధికార్ల కార్యాలయాల్లో ఖరీదుకు లభిస్తాయి. ఒక ఫారం వెల 10 పైసలు. ముద్రితఫారం సమూనాలో పైపుచేసిన లేక చేతితో వ్రాసిన ఫారాలనుకూడా ఉపయోగించవచ్చు. క్లెయిములను, అభ్యంతరాలను వ్యయంగా కానీ లేక పోస్టుద్వారాకానీ సంబంధిత ఓటర్ల రిజిస్ట్రేషను అధికారికి లేదా ఆయన పేర్కొన్న ఇతర అధికారికు (అంటే నియోజక వర్గంలో తహశీల్దారు, డిప్యూటీ తహశీల్దారు) 1967 డిసెంబరు 28 వ తేదీ వరకు దాఖలు చేయాలి. వీటిని వారికి పోస్టు ద్వారా కూడా పంపించ వచ్చు.

తమ పేరును ఒక నియోజక వర్గపు ఓటర్ల జాబితాలో నుంచి మరో నియోజక వర్గపు ఓటర్ల జాబితా లోనికి మార్చుకోవదలచి వారు మొదట తమ పేరు గల నియోజక వర్గపు ఓటర్ల రిజిస్ట్రేషను అధికారికి అభ్యంతరపు దరఖాస్తు ఇచ్చితర్వాత తాము పేరు చేర్చుకోదలచిన నియోజక వర్గపు ఓటర్ల రిజిస్ట్రేషను అధికారికి క్లెయిము దరఖాస్తు దాఖలు చేసుకోవాల్సి ఉంటుంది. ఏదైనా ఎంట్రీని మార్చు చేయదలచుకున్న వారు క్లెయిము దరఖాస్తును 8వ నెంబరు ఫారంలో పెట్టుకోవాలి.

హైదరాబాద్ హిందీ ప్రచార సభ

హిందీ భూషణ్ పరీక్ష ఫలితాలు

HYDERABAD, Nov. 29.

The following is the result of the Hindi Bhushan Examination which was conducted in the month of September 1967 by the Hindi Prachar Sabha, Hyderabad.

MERIT LIST

1643—Sri Kishorekumar Soni I;
1480 — Sri Bhanwarlal Goud II;
1437 — Kumari Prabhadevi Misra III.

FIRST CLASS

239 1437 80 1643.

SECOND CLASS

1, 3 (59) (60) 66 70 71 (72) 73 82 83 (85).
119 81.
(202) 9 20 34 36 40 48 76.
(307) 13 23 25 26 (28) 30 33 35 44 47 51 52 (53).
408 (15) 25 28 89 90 94.
500 02 09 11 20 21 45 48 54.
659 62 63 65 88 90 93.
701 28 38 47 57 60 67 68.
803 6 10 53 57 60 86.
901 02 04 25 27 31 (38) 45 47 48 50 55 74.
1179 80 81 91.
1247 55.
1300 01 15 32.
1404 10 12 21 29 31 32 33 57 62 78 79 86.
1502 03 04 (8) 13 16 39 52 67 68 72 74 92.
1611 16 17 18 20 21 22 23 37 48 55 59 61 63 72 83 95 97 98.
1700 (3).

THIRD CLASS

2 8 (14) 16 18 19 (21) 29 41 46 49 50 51 52 53 (57) (61) 62 63 67 (69) 74 (77) 79 80 81 84 87 (88) 91 93 96.
108 09 10 12 13 14 16 20 21 22 40 55 (57) 60 61 77 80 83 84 85 88.
204 08 12 (14) (15) (18) (24) 27 (30) 31 32 (33) (35) 41 (42) 43 44 (47) 49 51 56 59 67 68 69 73 81 84 86 97.
301 03 12 19 20 (21) 22 24 29 31 (32) (34) (38) 45 46 (59) (61) 63 64 71 78 79 80 87 95 (99).
400 01 02 04 05 11 12 14 20 26 27 29 31 33 (34) 36 (37) 38 40 44 45 46 50 51 52 53 54 55 57 58 60 61 62 63 (64) 68 70 71 72 77 78 79 82 84 (85) 87 88 91 92 93 95 97
501 03 04 05 06 12 13 15 16 (19) (22) 23 24 25 26 27 43 50 59 66 69 70 71 82 83 84 85 88 (89) 90 (92) 94 96 97.
605 25 26 28 60 61 68 69 75 76 77 79 80 81 83 85 86 89 92 94 95 96 97 98.
700 02 04 06 10 11 14 24 31 44 (46) 48 53 56 58 (59) 61 64 65 74 (75) (77) (84) 88 90 91 93 95 98.
801 05 07 08 14 16 17 18 23 24 26 27 28 35 49 50 51 54 (55) 56 59 (61) 63 64 66 68 69 70 74 75 78 79 81 87 88 89 92 95 97 98 99.
900 05 06 07 08 10 11 12 18 19 20 22 30 32 36 (41) 42 43 49 51 52 (53) 54 (58) 66 67 70 71 77 94.
1006 07 08 10 (15) 19 20 27 35 (47) 66 (71) 95.
1115 17 19 26 31 32 34 46 47 50 51 57 60 61 62 64 75 78 83 88.
1200 07 09 10 11 12 24 31 32 34 35 36 37 38 39 40 41 42 43 44 (45) 46 50 52 53 56 57 58 59 61 80 83 85 88 90 93 94 97 98 99.
1302 04 05 14 16 17 20 21 24 25 27 29 35 36 (38) (55) (66).
1407 13 15 16 27 28 30 34 44 47 51 56 59 67 68 71 82 87 88 89 90 92 96 97.
(1500) 07 09 10 11 15 19 22 29 (31) 32 33 36 37 38 42 45 (46) 47 49 50 53 54 56 59 60 61 62 66 69 76 77 78 79 81 82 85 86 87 88 93 94 95 96 97 98 99.
1603 05 06 09 12 19 24 28 32 34 40 41 46 53 54 62 73 74 79 81 82 93 96 99.
(1702) (5) (6) 09.

VIVA VOCE PASSED

1711 12 13 14 16 17 18 19 21 22 25 26 28 30 32 33 34 35 36 37 38 39 40 41 43 45 47 49 50 51 52 53 55 56 57 58 59 60 61 62 63 64 65 66 67 68 69 70 71 72 75 77 78 79 80 81 82 83 84 85.

The results of the following Centres are under consideration:

(1) Madansuri and (2) Sonpeth.

(2) The candidates whose Roll Numbers have been bracketed should appear only for Viva-Voce Examination.

వాయిదాలపై ట్రాన్సిస్టర్

నెలకు రూ. 26/-ల వాయిదాలపైన ప్రపంచ ఖ్యాతిగాంచిన విండ్ సార్ - హిటాచి 8 బ్యాండ్ ఆల్‌వర్ల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్ పొందండి ధర: రు. 266/-

Apply to:—
SWISS TELEVISION CO.,
(AB-55), P.O. Box 1320,
DELHI-6.

మున్సిపల్ కౌన్సిలర్లు ప్రజలకు నిస్వార్థంగా సేవచేయడం అవసరం

బందరు పౌరసన్మాన సభలో గవర్నర్ ధానుపిళ్లే విజ్ఞప్తి

మచిలీపట్నం, నవంబర్ 29 (పిటిఐ)

ప్రజల అవసరాలు తీర్చడానికి వచ్చిన వనరులను మున్సిపాలిటీలు సమకూర్చుకోవాలనీ, మున్సిపాలిటీలు అమలుకు తీసుకొనే ముఖ్యమైన పథకాలకు, నిర్వహణకు ప్రభుత్వం ఇతోధిక సహాయం అందచేస్తుందని రాష్ట్ర గవర్నర్ శ్రీ పట్టంథాను పిళ్లే నిన్న ఇక్కడ జరిగిన పౌర సన్మాన సభలో అన్నారు.

స్థానిక మున్సిపల్ చైర్మన్ శ్రీపణ్ణాల వేణుగోపాలరావు గవర్నర్ శ్రీ థాను పిళ్లేకు మున్సిపాలిటీ తరపున పౌర సన్మానపత్రం సమర్పించారు.

ప్రభుత్వ సహాయాన్ని ఆపేక్షించకుండా ప్రజలమండి సమ్మిలరూపంలో సమీకరించిన మొత్తాన్ని ప్రజాహిత కార్యక్రమాలకు సక్రమంగా వినియోగించవలసిందని గవర్నర్ మున్సిపాలిటీకి సూచించారు.

మంచినీటి సరఫరా పథకం అమలుకు ప్రభుత్వం నుండి 8 లక్షల రూపాయల రుణం లభించేటట్టు చూడవలసిందని మున్సిపాలిటీ చేసిన అభ్యర్థన సమగవర్నర్ థానుపిళ్లే ప్రస్తావించి దీనిని గురించి దీనికి సంబంధించిన మంత్రులతో చర్చిస్తానని అన్నారు. మచిలీపట్నం సముద్ర రేవు అభివృద్ధికి ప్రభుత్వం సత్వర చర్యలు గైకొంటుందని ఈ రేవు ఉపయోగకరమైన రేవుగా రూపొందుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

మున్సిపల్ విధులు పద్దినియోగమయ్యేటట్టు చూడవలసిందనీ, విస్పష్టంగా ప్రజలకు సేవచేయవలసిందని ఆయన కౌన్సిలర్లకు విజ్ఞప్తి చేశారు.

గవర్నర్ శ్రీ పట్టంథానుపిళ్లే మున్సిపల్ కార్యాలయానికి రాగానే మున్సిపల్ చైర్మన్, మున్సిపాలిటీ కార్యదర్శి గవర్నర్ కు స్వాగతంచెప్పి ఆయనకు కౌన్సిలర్లను పరిచయం చేశారు.

శ్రీమతి పొన్నమ్మ థానుపిళ్లే కృష్ణా జిల్లా కలెక్టర్ శ్రీ జయకర్ పి. జాన్సన్ సతీమణితో కలసి చిలకలపూడిలోని శ్రీ పాండురంగ దేవాలయాన్ని సందర్శించారు. గవర్నర్ శ్రీ పట్టంథానుపిళ్లే స్థానిక పత్రికా విలేకరులతో కూడ గోష్ఠి జరిపారు.

నిన్న సాయంత్రం రాష్ట్ర గవర్నర్ శ్రీ పట్టంథానుపిళ్లేకు స్థానిక రోటరీ లయన్స్ సంస్థలు విజ్ఞాన పత్రాలు సమర్పించారు.

షెడ్యూలు తరగతులకు ఇతోధిక సౌకర్యాలకై ముత్యాలరావుకు విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, నవంబర్ 29

శాసన సభ్యులు శ్రీ పి. రామారావు, కేంద్ర సాంఘిక సంక్షేమశాఖ ఉపమంత్రి శ్రీ కె.వి. ముత్యాలరావుకు ఒక విజ్ఞాపన పత్రం సమర్పిస్తూ తెలంగాణా ప్రాంతంలో పబ్లిక్ హాస్టళ్ళకు ఏర్పాటు చేసే పద్ధతిని పునరుద్ధరించాలని కోరారు.

షెడ్యూలు తరగతుల విద్యార్థులలో నెలకు 500 రూపాయలలోపు ఆదాయం గల విద్యార్థులందరికీ పూర్తి స్కాలర్ షిప్పులు మంజూరుచేయాలని షెడ్యూలు తరగతుల వారికి గృహ నిర్మాణానికి సహాయం చేసే పద్ధతిని పరిశీలించాలని కూడా ఆయన కోరారు.

తెనాలిలో నవగ్రహ దేవాలయ శంకుస్థాపన

తెనాలి, నవంబరు 29 (పి.టి.ఐ)

కంచికామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకరాచార్య గత ఆదివారం, స్థానిక రామేశ్వరస్వామి దేవాలయ ఆవరణలో నవగ్రహ దేవాలయానికి శంకుస్థాపన చేశారు. శ్రీ ఆగర్ వాల శంకరలాల్ ఆర్థిక సహాయంతో ఈ దేవాలయాన్ని నిర్మిస్తున్నారు.

దేవాలయ పునరుద్ధరణ కమిటీ, మేనేజింగ్ ట్రస్టీ శ్రీ పి.వి.వి.గోపాలస్వామి, వ

నేటినుండి పని నిలిపివేయడానికి పతన్ దార్ల నిర్ణయం

హైదరాబాద్ నవంబర్ 29

లోగడ నమర్పించిన మెమొరాండం లలో పేర్కొన్న స్కేలు ప్రతిపాదం హామీలు అభ్యర్థనలను ప్రభుత్వం అంగీకరించనందుకు పని నిలిపివేయాలని తెలంగాణా పతన్ దార్ల సంఘం ప్రత్యేక మహాసభ తీర్మానించింది. పట్టణపురా సంఘ లో ప్రముఖులు భీమశంకరరావు ఎన్. వెంకటరావు నెల్లుట్ల వెంకటనరసరావు కె. కోటేశ్వరరావు వెంకటేశ్వరరావు కోశాధ్యక్షు చెనుకొన్నారు. రాష్ట్ర స్థాయి జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ కాయకాట్ చేయాలనికూడా పిలుపునిచ్చారు. ఉద్యమ నిర్వహణకు కేంద్ర కార్యాచరణ సమితి అధికారమిచ్చారు. శ్రీ నిరోలు శ్రీ శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు.

విమర్శలు, సమర్థన

(1వ పేజీ తరువాయి)

పని కాంగ్రెసుకుచేసిన పార్లమెంటు సభ్యులు వ్యాఖ్యానించగా కమ్యూనిస్టులు స్వీకరించ చర్యను బలపరిచారు. స్పీకరికు గవర్నర్ చర్యమనవాలు చేసే అధికారంలేదని కొంబాయిలో శ్రీ కె.యమ్ మున్షీ వ్యాఖ్యానించారు.

ఐతే శివాజీపార్కులో జరిగిన ఒక సభలో శ్రీ ఎస్.ఎ. డాంగే మొదలైన ప్రతిపక్ష నాయకులు స్పీకరు చర్యను బలపరుస్తూ ప్రసంగించగా సభలో ఉన్న పదివేలమంది హర్షధ్వానాలు చేసారు.

కమ్యూనిస్టులను విమర్శించిన పి. ఎస్. పి నాయకుడు ప్రొఫెసర్ దాదాసాహెబ్ గాయకవాడ్ గేలిచేసారు.

అత్యవసర వస్తువుల చట్టం సవరణ బిల్లు పరిశీలన నిలిపివేత

న్యూఢిల్లీ నవంబర్ 29 (యు.ఎన్ ఐ)

అంచనాలను జతపరచకపోవడంవంటి కారణాలను పేర్కొంటూ పలువురు సభ్యులు అభ్యంతరాలు తెలిపిన మీదట, అత్యవసర వస్తువుల చట్టం సవరణ బిల్లును సెలెక్ట్ కమిటికి పంపాలన్న అధికార డిక్రీనం పరిశీలనను లోక్ సభ నేడు నిలిపివేసినది.

డిసెంబర్ 12 నుండి లండన్, కైరోమధ్య దౌత్య సంబంధాలు

లండన్ నవంబర్ 29

బిటన్, అరబ్ రిపబ్లిక్ దేశాలమధ్య డిసెంబర్ 12 నుండి తిరిగి దౌత్య సంబంధాలు ప్రారంభమౌతాయి.

వేమన జయంతి ఉత్సవాలు

హైదరాబాద్ నవంబరు 29

బాపట్లలోని శ్రీ వేమన ఆంధ్ర భాషానిలయంలో ఈ నెల 28వ తేదీ నుండి 26వ తేదివరకు వేమన జయంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి ఈ సందర్భంలో ఈ నెల 26న జరిగిన సభకు రాష్ట్రనీటి వనరుల శాఖ మంత్రి శ్రీ శిలంశెట్టి రెడ్డి అధ్యక్షత వహిస్తూ వేమన ఆంధ్ర భాషా నిలయం ద్వారా జరిగిన కృషిని ప్రస్తావించారు. వేమన ఆంధ్రభాషా నిలయం కార్యదర్శి శ్రీ కొమ్మవరపు సుబ్బారావు వందనములు చెప్పుచున్న సేవను అయన ప్రస్తావించారు. డాక్టర్ దివాకర్ల వెంకటావధాని వేమన జీవిత విశేషాలను ఆయన కవితారీతులను వేర్కొని వేమన యోగి జనన మరణ శాలములు మొదలైన వాటి గురించి వాదోపవాదాలు ఉన్నవనీ అవి అంత ముఖ్యమైనవి కావని అన్నారు. వేమన విద్యాలలో ఉన్న నీతులను ప్రతిబింబించు అర్థం చేసుకొని వాటిని ఆచరణలో పెట్టడానికి ప్రయత్నించవలసిన అవసరం ఎంతైనా ఉన్నదన్నారు.

గ్రంథాలయ శిక్షణ తరగతులు

విజయవాడ, నవంబరు 29

ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ కార్యదర్శి శ్రీ పాతూరి నాగభూషణం ఈ క్రింది ప్రకటన చేశారు.

ప్రభుత్వ అనుమతితో ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ ఆధ్వర్యమున తెలుగులో నిర్వహించబడుతున్న గ్రంథాలయ సర్టిఫికేట్ కోర్సు మూడవబట్టు శిక్షణ డిసెంబర్ 1వ తేదీను ప్రారంభిస్తారు. ఈ శిక్షణలో పాల్గొన్న గ్రంథాలయాల భాండాగారాలు సంస్థాయతిలు, సహకార సంఘాలు ఇతర ఎయిడెడ్ లైబ్రరీలలో పనిచేసే వ్యక్తులు చేరవచ్చును దరఖాస్తులు డిసెంబరు 3వ తేదీలోగా ప్రధానోపాధ్యాయులు గ్రంథాలయ శిక్షణాలయం పర్యవేక్షణ భవనం, పటమట, విజయవాడ-6కు అందునటుగా పంపవలసి ఉంటుంది.

బ్రిటిష్ మంత్రివర్గంలో మార్పులు

లండన్, నవంబర్ 29

స్టెర్లింగ్ విలువ తగ్గింపు జరిగిన 11 రోజుల అనంతరం ఆర్థిక మంత్రి జేమ్స్ కాలగన్ రాజీనామా చేసారు జేమ్స్ కాలగన్‌కు తిరిగి హోమ్ మంత్రి పదవి ఇచ్చారు. ఇంతవరకు హోమ్ మంత్రిగా ఉన్న రాయ్ జెంకిన్సును ఆర్థిక మంత్రిగా నియమించారు.

యాదగిరిగుట్టలో విద్యార్థుల సమ్మె

ఐదుగురి బహిష్కరణ

(ఆంధ్రభూమి విలేకరి)

భువనగిరి, నవంబర్ 29

పీజుల హెచ్చింపుపట్ల నిరసనగా యాదగిరిగుట్ట హైస్కూలు విద్యార్థులు మొన్న సమ్మెచేశారు. విద్యార్థులు రెండు ఆర్. టి. సి. బస్సుల అద్దాలను పూర్తిగా ధ్వంసం చేశారు. దెబ్బలకు భయపడి గాయాలు కూడా తగిలాయి. పోలీసులు ఐదుగురు విద్యార్థులను అరెస్టుచేసి రిమాండుకుపంపారు.

దేవరయామిజాలలో హైస్కూలు విద్యార్థుల స్వపరిపాలన దినం

హైదరాబాద్, నవంబర్ 29

దేవర యామిజాల గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూలు విద్యార్థులు ఈ నెల 26 న పాఠశాల స్వపరిపాలన దినం జరిపారు. హైదరాబాదు జిల్లా పరిషత్తు విద్యా శాఖ డిప్యూటీ సెక్రటరీ శ్రీ కె.ఎస్. జోసెఫ్ స్కూలుకు వచ్చి తరగతులను తనిఖీ చేశారు. స్కూలు స్వపరిపాలన దినం సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. తరువాత ముందువారు సామూహిక విందుభోజనాలు జరిపారు.

టాష్కెంట్‌లో తరచుగా వస్తున్న భూకంపాలు

తాష్కెంట్ నవంబర్ 29 (యుఎన్ ఐ)

తాష్కెంట్ పట్టణంలో మూడవ సారి నెలమట్టం చేసిన ఏప్రిల్ 26వ తేదీనాటి భూకంపం తర్వాత ఇంతవరకు ఇక్కడ 800పార్లు భూమి కంపించినది.

ప్రాంతీయ సంఘం సమావేశం

ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘానికి సంబంధించిన అభివృద్ధి విషయాల ఉప సంఘం సమావేశం హైదరాబాదు శాసన సభా భవనంలోని కమిటీగదిలో 1967 డిసెంబరు 2వ తేదీన సా 3 గంటలకు జరుగుతుంది.

శంకరమఠంలో యశ్వంతసిన్హా ప్రసంగం

హైదరాబాదు నవంబర్ 29

శ్రీ శృంగేరి శారదాపీఠ జగద్గురు శ్రీ శంకరాచార్య సమక్షంలో గత గురువారం నాడు నల్లకుంటలోని శంకర మఠంలో జరిగిన సమావేశంలో యోగాన పనరత్న యశ్వంతసిన్హా తన హిమాలయ పర్యటనానుభవాలను వివరిస్తూ కైలాస మానస సరోవరం ప్రాంతాల విశేషాలను తెలియ చేసారు. శ్రీ జగద్గురు శ్రీ శంకరాచార్య శ్రీ సిన్హా తెలిపిన విషయాలపట్ల హర్షాన్ని ప్రకటించారు.

దక్షిణ అరేబియాకు స్వాతంత్ర్యం ఇచ్చే ఒప్పందంపై సంతకాలు

జెనీవా నవంబర్ 29

దక్షిణ అరేబియాకు నేటి అర్ధరాత్రి నుండి స్వాతంత్ర్యం ఇస్తూ బిటన్ నేషనల్ లిబరేషన్ ఫ్రంట్ (ఎన్. ఎల్. ఎఫ్) మధ్య నేటి ఉదయం సంతకాలు జరిగాయి

అనుబంధ పద్దులు పార్లమెంటుకుసమర్పణ

న్యూఢిల్లీ నవంబరు 29 (యు ఎన్ ఐ)

కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయి 31 07 కోట అనుబంధ పద్దులను నేడు పార్లమెంటు ఉభయసభలకు సమర్పించారు.

రైల్వేలు తప్ప తక్కిన శాఖల పద్దులు ఇందులో చేరిఉన్నాయి. 9 45 కోట్లు రెవెన్యూ పద్దులు. 1.62 కోట్లు పెట్టుబడి పద్దులు, 20 కోట్లు రుణాలు. అడ్వాన్సులు.



"ధాతు ప్రదీప" గ్రంథకర్త, ప్రముఖ న్యాయవాది శ్రీ వల్లూరి వెంకటేశ్వరుగారిని ఈనెల 26వ తేదీన శంకరమఠంలో శృంగేరి పీఠాధిపతులు జగద్గురు శంకరాచార్యులవారు సన్మానించిన సందర్భంలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి గ్రంథకర్తకు పండిత శాలువను బహూకరించి సత్కరించిన దృశ్యం

అధికోత్పత్తికై రైతులకు సహకారం

రాజ్యసభ చర్చలో సభ్యుల సూచన

న్యూఢిల్లీ, నవంబర్ 29 (యుయన్ ఐ)

ఆహార సుడిదలాలను రద్దు చెయ్యాలని, మధ్యంత ఫలసాయాన్ని పాడించే వ్యవసాయంలోపం రైతుకు అవసరమైన సహాయాలన్నీ చెయ్యాలని నేడు రాజ్యసభలో ఆహార సమస్యపై చర్చ సందర్భంగా పలువురు సభ్యులు సూచించారు.

ఆహార మంత్రి శ్రీ జగజీవన్ రామ్ రేపు చర్చకు సమాధానమిస్తారు.

భూసంస్కరణలను ఉపయోగకరంగా అమలు జరపాలని. ఆహార, ఎరువుల ఉత్పత్తి మొదలైన స్వయంపోరాటలలో దేశం అంతటికి కలిపి సమన్వయ పూర్వకమైన విధానాన్ని అమలు జరపాలనీకూడా సభ్యులు సూచించారు.

ఎముకల ఎగుమతి త్వరలో పునరుద్ధరణ

మంత్రి నారాయణరెడ్డి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు నవంబర్ 29

ఇటీవల యూరప్‌లోని కొన్ని పశుకలు సాగించిన దుష్ప్రచారం మూలాన మనదేశం నుండి ఎముకల ఎగుమతి పడిపోయినదని, ఫలితంగా మనరాష్ట్రంలో కూడా ఐదువేల టన్నుల మేరకు ఎముకలు నిలువ ఉండిపోయాయని మంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి నేడు ఇక్కడ పత్రికాగోష్ఠిలో తెలియచేసారు.

కేంద్రప్రభుత్వానికి తాము ఈ విషయమై అవసరమైన సూచనలు చేసామనీ కేంద్రంగా కొంటున్న చర్యల ఫలితంగా త్వరలోనే ఎముకల ఎగుమతి పునఃప్రారంభం కావచ్చునని ఆశిస్తున్నామని మంత్రి చెప్పారు

ఎముకలను యంత్రాల ద్వారా శకలాలుగాచేసి విదేశాలకు ఎగుమతి చేయడం జరుగుతున్నది. ఈ ఎముకలలో మనుష్యుల ఎముకలుకూడా కలుస్తున్నవని కొంతకాలం క్రితం యూరప్‌లోని కొన్ని పత్రికలుదుష్ప్రచారం చేసాయి.

ఆంధ్రప్రదేశ్‌నుండి యేటా 15 వేల టన్నుల ఎముకలు ఎగుమతి అవుతున్నాయని మంత్రి చెప్పారు.

నారాయణపేట చర్చిపై విద్యార్థుల దాడి

హైదరాబాద్ నవంబర్ 29 పిటిఐ

మహబూబ్‌నగర్ జిల్లా నారాయణపేటలో సమ్మె చేస్తున్న హైస్కూలు విద్యార్థులు నిన్న ఒక చర్చిపై దాడి జరిపి పర్నిచరును నష్టపరిచి చర్చి గేటును దగ్ధం చేసినట్లు నేడు ఇక్కడికి అధికారవార్త అందింది. స్కూలు ట్యూషన్ ఫీజు హెచ్చింపుపట్ల నిరసన ప్రకటిస్తూ 600 మంది విద్యార్థులు గత కొంతకాలంగా సమ్మె చేస్తున్నారు. వారు పెలిఫోన్ కనెక్షన్లను తెంచివేసారు. బస్‌స్టాండ్‌కు ఆర్. టి. సి.

కండక్టరు మేడ్రు అంగడికి నిప్పుపెట్టారు. విద్యార్థులు ఊరేగింపు జరిపి పోలీసులమీద బస్సులమీద రాళ్లు రువ్వారు. ఈ సంఘటనలో ఇద్దరు పోలీసులు గాయపడ్డారు కరీంనగర్ జిల్లా హుజూరాబాదులోని ప్రైమరి హైస్కూల్ విద్యార్థులు నిన్న ముఖ్యమంత్రి గడ్డిబొమ్మను తగులబెట్టారు. వారు బస్సులపై రాళ్లు రువ్విన్నట్టు వార్త పేర్కొన్నది.

బ్రహ్మానందరెడ్డి ఢిల్లీ పయనం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 29

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి జాతీయ అభివృద్ధి మండలి సమావేశాలకు హాజరు కావడానికై నేడు ఢిల్లీకి వెళ్లారు. ఢిల్లీలో ఉండే సమయంలో ఆయన ఎ.పి.సి.సి ఎన్నికల పరిశీలకుడు శ్రీ లలిత్ సేన్‌ను కలుసుకొని పి.సి.సి. అధ్యక్షుని ఎన్నికకు తేదీని నిర్ణయించడం, డి.సి.సిల ఏర్పాటు మొదలైన వాటినిగురించి చర్చిస్తారని తెలుస్తున్నది.

పబ్లిక్ అకౌంట్స్ కమిటి సమావేశాలు

హైదరాబాద్, నవంబర్ 29

పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమావేశాలు హైదరాబాద్ శాసనసభా భవనంలోని కమిటిగదిలో వచ్చేనెల 18 నుండి 28వ తేదీవరకు జరుగుతాయి ఈ సందర్భంలో ఈ కమిటి వారు రెవెన్యూ విద్య ప్రణాళిక పంచాయతీరాజ్ శాఖలకు సంబంధించిన 1966 వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆడిట్ నివేదిక. 1964-65 వ సంవత్సరపు అప్రోపియేషన్ అకౌంట్లలోని అంశాలను పరిశీలిస్తారు.

జూన్ 15న భూమికి అతిచేరువగా వస్తున్న 'ఇకరస్' గ్రహం

న్యూఢిల్లీ నవంబర్ 29 (యు.ఎన్.ఐ.)

"ఇకరస్" అనేఒక గ్రహం వచ్చే సంవత్సరం జూన్ 15వ తేదీన భూమికి అత్యంతచేరువలోకి వస్తుంది

భూమికి అత్యంతచేరువలోకివచ్చినప్పుడు భూమికీ "ఇకరస్" గ్రహానికి మధ్యదూరం 60లక్షల కిలోమీటర్లదూరం మాత్రమే ఉంటుంది.

"ఇకరస్" పొరకుటుంబంలో ఒకచిన్న గ్రహం దీనిని శాస్త్రజ్ఞులు 1949లో కనుగొన్నారు.

ఇకరస్ దగ్గరగా వచ్చినందువల్ల భూమికి కలిగే ప్రమాదం ఏమీ ఉండదని సోవియట్ ఖగోళ పరిశోధనా మండలికి చెందిన సంస్థ డైరెక్టర్ ప్రొఫెసర్ గ్రెబ్ ప్రకటించారు.

"ఇకరస్" తన కక్ష్యలో పరిభ్రమిస్తూ భూమికి గరిష్ఠ దూరంలోకి వెళ్ళినప్పుడు ఈ రెండు గ్రహాల మధ్య దూరం 30 కోట్లకిలోమీటర్లు ప్రతి19 సంవత్సరాలకు ఒక పారి ఇది భూమికి చేరువగా వస్తుంటుంది.

విశాఖ జిల్లాలో 18 కోట రూపాయల పంట నష్టం

విశాఖపట్నం, నవంబర్ 29 (పి.టి.ఐ)

విశాఖపట్నం జిల్లాలో ఈ సంవత్సరం అనావృష్టి పరిస్థితుల వల్ల 18 కోట్ల రూపాయలు నిలువ చేయబడిన పంటలు నష్టమైనట్లు అధికారవర్గాల వారు అంచనా వేసారు

12 కోట్ల యాభై వేల రూపాయల విలువ పంటలు, 5 కోటి 50 వేల రూపాయల వాణిజ్య పంటలు, ఒక కోటి రూపాయలు విలువ చేయు ముక్కలైన పంటనష్టమైనట్లు అంచనా వేస్తున్నారు. రాష్ట్రరెవెన్యూమంత్రి శివి బి. రాజు నిన్న విశాఖ జిల్లాలోని అవనష్ట ప్రాంతాలలో పర్యటించారు. తర్వాత ఆయన శ్రీకాకుళం జిల్లాలో పర్యటించవలసి ఉన్నది. పర్యటనను రద్దుచేసుకొని రాజధానికి తిరిగిరావలసిన దని ముఖ్యమంత్రి పంపిన వర్తమానాన్ని పురస్కరించుకొని మంత్రి శ్రీ వి. వి. రాజు తన పర్యటన కార్యక్రమాన్ని రద్దు చేసుకొన్నట్లు తెలుస్తున్నది.

విజయవాడలో మున్సిపల్ స్టేడియం ప్రారంభోత్సవం

విజయవాడ నవంబర్ 29 (పి. టి.ఐ)

రాష్ట్ర గవర్నర్ శ్రీ పట్టం తాను పిళ్లే ఈ రాత్రి ఇక్కడ మున్సిపల్ స్టేడియం ప్రారంభోత్సవం చేశారు. స్టేడియం గ్రౌండ్లలో పశ్చాత్రైన జిల్లా క్రీడల పోటీలను కూడా ఆయన ప్రారంభించారు

అంతకుముందు గవర్నర్ శ్రీ తాను పిళ్లే క్రీడాకారులు, ఎన్.సి.సి కేడెట్లు సమర్పించిన గౌరవవందనాన్ని స్వీకరించారు.

విజయవాడ మున్సిపల్ స్పెషలాఫీసర్ శ్రీ కె మాధవరావు స్టేడియం నిర్మాణానికి సంబంధించిన నివేదికను చదివారు. కృష్ణా జిల్లా పరిషత్తు కార్యదర్శి శ్రీ యం. సత్యనారాయణ జిల్లా క్రీడా మండలి నివేదికను చదివారు.

సి. ఐ. ఏ.తో సంబంధం లేదని బజాజ్ ప్రకటన

బొంబాయి, నవంబర్ 29(యు.ఎన్.ఐ)

అమెరికా గూఢచారి సంస్థ సి. ఐ. ఏ తో తనకు ఎట్టి సంబంధాలు లేవంటూ ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ రామకృష్ణ బజాజ్ నేడొక ప్రకటన చేసారు. సి. ఐ. ఏ. నుండి తామగాని, తన సంస్థలతో సంబంధం ఉన్న మరెవరైనా గాని ధనం తీసుకోలేదని ఆయన పేర్కొన్నారు.

మద్రాసు మేయరుగా డాక్టర్ బేగ్ ఎన్నిక

మద్రాసు నవంబర్ 29

మద్రాసు మేయరుగా ముస్లిం లీగు నాయకుడు డాక్టర్ హబీబుల్లాబేగ్ నేడు పక్షగీవంగా ఎన్నికైనారు.

సమగ్ర ఆధారాలతో పునర్జన్మ సిద్ధాంత నిరూపణ సాధ్యం

రాజస్థాన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ప్రకటన

జైపూర్, నవంబర్ 29 (పి టి ఐ)

పునర్జన్మ సిద్ధాంతాన్ని శాస్త్రీయంగా నిరూపించడానికి తగిన ఆధారాలు వివరాలు, ఎన్నో ఉన్నాయని రాజస్థాన్ విశ్వవిద్యాలయ, పేరా సైకాలజీ శాఖ ప్రధాన అధ్యాపకులు శ్రీ హెచ్. ఎన్. బెనర్జీ నిన్న ఇక్కడ తెలియచేశారు.

గత ఎన్నో సంవత్సరాలనుండి ఈ శాఖ పునర్జన్మ సిద్ధాంతాన్ని గురించి పరిశీలన జరిపి ప్రైనిధియానికి వచ్చినట్లు శ్రీ బెనర్జీ చెప్పారు.

తమ పూర్వజన్మవివరాలు జ్ఞాపకము ఉన్న ఎంతోమంది వ్యక్తులను గురించి సమగ్రపరిశోధనలు జరిపామని పరిశీలించామనిఆయనఅన్నారు.

ఈ సందర్భంగా, దక్షిణ, ఆఫ్రికాలోని, విక్టోరియాకు చెందిన ఒక 12 సంవత్సరముల బాలికకు. 10 పూర్వజన్మలు. చక్కగా జ్ఞాపకము ఉన్నవని, తనకు గత శతాబ్దాల స్మృతులుకూడా ఉన్నట్లు వాదిస్తున్నదని, జోహెన్స్‌బర్గ్ యూనివర్సిటీవారు డాక్టర్ ఇయాన్ స్టీవన్సన్ వారాలు. అయితే ఆ యూనివర్సిటి ప్రొఫెసర్ల సహాయంతో ఈ కేసును పరిశీలించవలసి ఉంటుందని శ్రీ బెనర్జీ అన్నారు

ఖమ్మం కాకినాడలలో వైద్యఉద్యోగుల నిరాహారదీక్ష

హైదరాబాదు, నవంబర్ 29

రాష్ట్ర వైద్య ఉద్యోగుల సంఘం విజ్ఞప్తిని పురస్కరించుకొని ఖమ్మం హెడ్ క్వార్టర్సు ఆస్పత్రిలోని ఐదుగురు ఉద్యోగులు ఈ ఉదయం ఆస్పత్రి ఎదుట నిరాహారదీక్ష ప్రారంభించారు. వైద్య శాఖ ఉద్యోగులపట్ల ప్రభుత్వం అవలంబించిన వైఖరిపట్ల నిరసన ప్రకటిస్తూ రాష్ట్ర వైద్య సిబ్బంది సంఘం ఈ ఉద్యమాన్ని ప్రారంభించింది పరిస్థితి ప్రశాంతంగా ఉన్నది.

రాష్ట్ర వైద్య ఉద్యోగుల సంఘం కాకినాడ శాఖకు చెందిన శ్రీ పి. మార్కాండేయరావు నిన్న సాయంత్రం మూడు రోజుల నిరాహారదీక్షను ప్రారంభించారు వైద్య సిబ్బందికి రిస్కు అలవెన్సు మంజూరు చేయాలనీ. వారికి సినియారిటి ప్రమోషను ఇవ్వాలనీ, ఇళ్ళ అద్దె అలవెన్సు కేంద్ర ప్రభుత్వ డి. ఏ రేటు ప్రకారం కరువుభత్యం ఇవ్వాలనీ వైద్య ఉద్యోగుల సంఘం తన కోర్కెలలో పేర్కొన్నది.

హైదరాబాద్ స్టేట్ బ్యాంక్ సిబ్బంది సంఘ వార్షికోత్సవం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 29

హైదరాబాద్ స్టేట్ బ్యాంకు ఉద్యోగుల సంఘ 20వ వార్షికోత్సవం నేడు ఇక్కడ అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంలో జరిగిన సభలో అఖిల భారతబ్యాంకు ఉద్యోగుల సంఘప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. భాస్కర్ కార్యదర్శి శ్రీ పర్వాణ, శ్రీ రాజబహదూర్ గౌడ్ ప్రసంగించారు

అంతకుముందు హైదరాబాద్ స్టేట్ బ్యాంకు ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ వి. వి. రాఘవులు పతాకావిష్కరణ చేసారు. సంఘ కార్యదర్శి శ్రీ ఈశ్వర్ రావు సంస్థకార్యకలాపాలను సమీక్షించారు. సంఘఉపాధ్యక్షుడు శ్రీ భాస్కర్ వందన సమర్పణ చేసారు. అనంతరం సంగీత కచేరి జరిగింది

దేశంలో అంతర్భాగంగా ఉండే ప్రాతిపదికపై మాత్రమే నాగాలతో చర్చలు

హోమ్ మంత్రి చవాన్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ నవంబర్ 29 (పి టి ఐ)

నాగా ప్రాంతం భారతదేశంలో అంతర్భాగంగా ఉండాలనే షరతుపై నాగా అజ్ఞాతవాదుల నాయకులతో చర్చలకు ప్రాతిపదిక అని హోమ్ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు లోక్ సభ ప్రశ్నోత్తరాల సమయంలో ప్రభుత్వ వైఖరిని మరోసారి స్పష్టం చేసారు

"ఆ విషయంలో మరో అభిప్రాయానికి తావు లేదు. భారత దేశం నుండి నాగా ప్రాంతం విడిపోవడంపై అసలు చర్చలకే ఆస్కారం లేదు" అని శ్రీ చవాన్ అన్నారు.

రాజకీయ సమస్యగానే భావించి నాగా సమస్యను పరిష్కరించాలని రాజకీయ రంగంలోను దౌత్యరంగంలోనూ జరిపిన సంప్రదింపుల యత్నాలు విఫలమైనాయనే శ్రీ డి. సి. శర్మ అభిప్రాయం సరికాదు. సైనిక చర్య ద్వారా ఆ సమస్యను పరిష్కరించే అవకాశం లేదని శ్రీ చవాన్ అన్నారు.

నాగా విద్రోహులకూ సి. ఐ. ఎ.కూ సంబంధం ఉన్నదనే విషయం తమకేమీ తెలియదని శ్రీ జోతిర్మయ బసు ప్రశ్నకు హోమ్ మంత్రి సమాధానమిచ్చారు. సి. ఐ. ఎ. గురించిన ఆలోచన తగ్గించడం మంచిదని ఆయన అన్నారు.

మణిపూర్‌లోని మరో పక్క జిల్లాలో నాగా విద్రోహులు పోటీ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసారేమోటనిశాదని అంతకు ముందు శ్రీ బాబురావ్ పటేల్‌కు హోమ్ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ వి.సి. శుక్లా సమాధానమిచ్చారు. మణిపూర్‌లోని కొన్ని ప్రాంతాల నుండి. పర్వతకులనుండి బలవంతంగా డబ్బువసూలు చేస్తున్న సంఘటనలు ప్రభుత్వ దృష్టికి వచ్చాయని ఆయన చెప్పారు.

నాగా విద్రోహుల చర్యలకు క్రైస్తవ మిషనరీలే కారణమనీ, కాబట్టి ముందువారిని ఆ ప్రాంతంనుండి పంపేసి ఆ తరువాత నాగాలతో చర్చలు జరపవలసివస్తుందా అని శ్రీ పటేల్ ప్రశ్నించారు ఆక్రైస్తవ మిషనరీలకు సంబంధించి అమెరికా భారత ప్రభుత్వాలమధ్య రహస్య ఒప్పందం ఏమైనా ఉన్నదా అని కూడా ఆయన ప్రశ్నించారు.

ఆ 'రహస్య ఒప్పందం' గురించి ఒక మిషనరీ చేసిన ప్రకటనను తాను కూడా చదివానని అసలు అటువంటి ఒప్పందం ఉన్నదనేది కేవలం తప్పుడు ఆరోపణే నని. ఆ ప్రకటన చేసిన మిషనరీపై తప్పక చర్య తైకొంటామని శ్రీ చవాన్ చెప్పారు.

ఆర్డినెన్సుల స్థానే ప్రతిపాదించిన బిలుకు లోక్ సభ ఆమోదం

న్యూఢిల్లీ, నవంబర్ 29

సంపదపన్ను కానుకలపన్ను, ఆదాయం పన్నులకు సంబంధించి ప్రభుత్వ ఆదాయ వసూలును పెంపొందించే నిమిత్తం ప్రతిపాదించిన ఒక బిల్లును లోక్ సభ నేడు ఆమోదించినది. లోగడ జారీచేసిన ఆర్డినెన్సుల స్థానే ఈ బిల్లును ప్రతిపాదించారు.

బ్యాంకులను జాతీయం చేయాలని సిబ్బంది సంఘం డిమాండ్

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 29

బ్యాంకుల జాతీయకరణకోసం ఇతర ప్రజాస్వామిక శక్తులతో పాటు బ్యాంకుల సిబ్బంది సంఘం తమ కార్యక్రమాన్ని చేస్తుందని సిబ్బంది సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రభాకర్ నేడు ఇక్కడ పత్రికాగోష్ఠిలో ప్రకటించారు.

విదేశీ పర్యాటకులు దేశంలోని గుర్తైదారుల ఒత్తిడి మూలాన ప్రభుత్వం బ్యాంకులను జాతీయం చేయడంలేదని ఆయన ఆరోపించారు.

నిజాం భరణంపెంచే యోచన లేదు

లోక్‌సభలో హోమ్‌మంత్రి చవాన్ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 29 (యు.ఎన్.ఐ)

నిజామి తనకు ఇస్తున్న భరణాన్ని పెంచాలని కోరారనీ. అయితే ప్రభుత్వం దానిని గురించి పరిశీలించడం లేదని హోంమంత్రి శ్రీ వై.బి చవాన్ నేడు లోక్ సభలో ఒక ప్రశ్నకు తెలిపిన లిఖితపూర్వక సమాధానంలో పేర్కొన్నారు.

తిరుపతి యూనివర్సిటి ఆర్టు సైన్సు కాలేజి విద్యార్థుల సమ్మె

తిరుపతి, నవంబర్ 29 (పి టి ఐ)

వెంకటేశ్వర యూనివర్సిటీ ఆర్టు సైన్సు కాలేజి దేవస్థానం ఆర్టు కాలేజి విద్యార్థులు ఈ ఉదయంనుండి సమ్మె చేస్తున్నారు

వెంకటేశ్వర ప్రాచ్య కళాశాల విద్యార్థులు నిన్నటినుండి సమ్మె చేస్తున్నారు. ఆర్టు సైన్సు కాలేజి విద్యార్థులు జనరల్ ఎడ్యుకేషనను రద్దు చేయాలని కోరుతున్నారు. ప్రాచ్య కళాశాల విద్యార్థులు తమకు డిప్లొమా గాని డిగ్రీగాని ఇవ్వాలని అభ్యర్థిస్తున్నారు.

టెండర్ నోటీస్

సెలకు 10,000 టేకు దొప్పలు న్యూస్ ప్రింట్‌కు స్టాంపు అసెంబ్లీ పర్చాటుకు 18-2.67 మధ్యాహ్నం 3 గంటలలోపు దిగువ తెల్పినవారు టెండర్లు కోరుచున్నారు. పనులకు ఆఫీసు పనిచేసేలో వ్యక్తిగతంగా గాని లేదా 9 1/2 × 4 1/2" సైజు స్వంత అడ్రసుతో స్టాంపు కవరు పంపుకుంటివలెను

అఫీషియేటింగ్ కమర్షియల్ ఆఫీసర

పాల్గాటూల్స్ లిమిటెడ్,
6-6-8/32, కవాడిగూడలోడ్,
సికింద్రాబాద్-3.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

చిన్న టెండర్ నోటీసు

దిగువ కట్టడపు పనులు చేయుటకై రిజిస్టర్డ్ కంట్రాక్టర్లనుండి ప్రస్తావించిన సంస్థల పద్ధతిలో ఏర్పాటుచేయబడిన టెండరు కోరబడుచున్నవి టెండరు ప్రతి దానికి నియమితమైన తేదీలో సా॥ 3 గం॥ వరకు హైదరాబాదు ప్రధాన స్థానంగా గల మెదక్ సర్కిల్ ఆర్ అండ్ బి సూపరింటెండింగ్ ఇంజనీరుగారిచే స్వీకరింపబడును. అదే రోజు సాయంత్రము 5-30 నిలకు టెండరు తెరువబడును. టెండరుల అధికార ప్రతినిధులు హాజరు అగుటకు అనుమతించబడును.

1	2	3	4	5	6	7	8	9	10
క్ర. సంఖ్య	పనుల పేర్లు	కంట్రాక్టు పద్ధతి	అగ్రిమెంట్ బాండ్ ధనం మొత్తం	బయానా చెల్లించవలసిన మొత్తం	వాయిసమయమున పని పూర్తి పరిమాణం (సెక్యూరిటీగా)	టెండరు పత్రముల ధర అమ్మకపు పన్నుతో సహా	టెండరు స్వీకరించు తేది	టెండరుఅమ్మకపు తేది	టెండరు కోరికను అప్లికేషన్లు స్వీకరించు తేది
1.	మెదక్ జిల్లాలోని జోగిపేట మన్ పూర్ రోడ్డుమీద మైలు 6/0 నుంచి 12/6 వరకు 8సర్ ఫేసింగ్ సర్ ఫేస్ డ్రెసింగ్ వాటర్ బాండ్ మెకడమ్ పై మరియు సిల్ కోట్ స్ప్రాండలో చేయుటకు	L.S 4.200/-	71/2% F.S.D మరియు A.S.D రు.	కోరిక సమూలు రు.	సమయములు 10-20	15-12-67	14-12-67	11-12-67 సా॥	6-12-67

ఇంతకుముందు ఆఫీసు నం॥ 35108-17 తేది 2-11-67 ప్రకారము ప్రచురించిన టెండర్ నోటీసు కాన్సెలుచేయడమైనది.

ప్లాన్లు స్పెసిఫికేషన్లతోపాటు టెండరు పత్రములు దిగువ పేర్కొనబడిన అధికారి కార్యాలయంలో మరియు అమ్మకపు సమయములో ఆఫీసు పనిచేయు వేళలలో గాని బ్యాంకులోగాని ఈ దిగువ ముద్దతులో జమకట్టిన చలాను దాఖలుచేసి పై వ్రాయబడిన తేదీలలో ఆఫీసు పనిచేయు వేళలలో అనగా ఉదయం 10-30 నుండి సాయంత్రము 5-00 గం॥ వరకు పొందవచ

నేటి రాత్రి
మరుపురాని మహత్తర చిత్రం
మోహన్ పిక్చర్స్
"దిల్ నే పుకార్"
(ఈస్మన్ కలర్)

కపూర్, రాజశ్రీ, సంజై మహమూద్, హెలెన్
దర్శకత్వం: మోహన్
సంగీతం: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ
రాయల్ హైదరాబాద్ కృష్ణా హైదరాబాద్
నోబుల్ హైదరాబాద్
కల్పన-సికింద్రాబాద్
(హాగాటూల్ ఎదుట)
రోజూ 3 ఆటలు:
3.15, 6.15, 9.30
జగత్ పిక్చర్స్ రిలీజ్

అంజలి
రోజూ ఉదయం 10.30 ఆట
అంజలి పిక్చర్స్
"స్వర్ణ మంజరి"
ఎస్. వి. రామారావు, అంజలి, రాజనాల, కన్నాంబ, నాగయ్య, జయంతి, పద్మనాభం.
రేట్లు: 0.50, 1.00, 1.40, 1.80
1-12-67 నుండి
రీడర్ (సినిమాస్కోప్)

వాణిజ్యభూమి

కలకత్తాస్టాక్ మార్కెట్‌లో పరిమితమైన వ్యాపారం

కలకత్తా, నవంబర్ 29

కలకత్తా స్టాక్ మార్కెట్‌లో నేడు ఒక గంటన్నరసేపు మాత్రమే జరిగిన వ్యాపారం పరిమితంగానే కొనసాగింది. వాయిదాజాబితాలో స్వల్పంగా తగ్గుదల స్థాయిలో ప్రారంభమైన ప్రముఖ కంపెనీల షేర్లు క్రమేణా కొంచెం పెరుగుదల కనబరచి తగ్గుదలను కొంతవరకు భర్తీ చేసుకున్నాయి. మొత్తంమీద వ్యాపారం స్వల్పంగా జరిగి ధోరణి నిశ్చలంగా ఉంది.

ఇండియన్ బర్న్స్ 14-38 వద్ద ప్రారంభమై 14-44 వద్ద ముగిసింది. టెక్ స్టయిల్ మెపినరి 14-40 నుండి 14.35 కి తగ్గింది. ఇండియన్ కార్డ్స్, గెస్టకీన్ విలియమ్స్ షేర్లు ధరలు ప్రారంభ ధరలు 2-44 14-70 వద్దనే వరుస క్రమంగా ముగిసాయి.

బిర్లా జనవరి 28-75 వద్ద మార్పు లేకుండా ముగియగా ఓరియంట్ పేపర్స్ 16 40 నుండి 16 45 కి పెరిగింది.

మిశ్రమ జాబితాలో డన్‌లప్ ఇండియా ప్రారంభధర 22-90 వద్ద. ఇండియన్ అల్యూమినియమ్స్ 24-60 వద్ద మార్పు లేకుండా ముగిసాయి. కేశోరామ్స్ 18-55 నుండి 18.45 కి తగ్గింది. హిందుస్తాన్ మోటార్స్ 14-02 నుండి 13-90 కి తగ్గింది.

ముగింపు ధరలు (నవంబరు 29)

క్లియర్డ్ సెక్యూరిటీలు:-బిర్లా 28-75; డన్‌లప్ 22-90 ఇండియన్ అల్యూమినియమ్స్ 24-60; హిందుస్తాన్ మోటార్స్ 14-02; ఇండియన్ బర్న్స్ 14-44; జె. కె. కాటన్ 6-60 జైపూర్ 10-30; కేశోరామ్ ఇండస్ట్రీస్ 18-45; ఓరియంట్ పేపర్ 16-45; ఒరిస్సా సిమెంట్ 9 50; రోహ్‌టాస్ ఇండస్ట్రీస్ 6-92; టెక్ స్టయిల్ మెపినరి, 14-35.

నాన్ క్లియర్డ్ సెక్యూరిటీలు -

శ్రీ శాతం రుణం (1986) 55-13, 5 శాతం రుణం (1982) 100-00 4 శాతం ఉత్తర ప్రదేశ్ రుణం (1968) 98-60.

బ్యాంకులు:-పంజాబ్ నేషనల్ 18-94.

కాటన్స్:-జయశ్రీ 10-62 ఒరిస్సా 8-06.

బొగ్గు:-వెస్ట్ బెంగాల్ 5-62.

జనవరి-మార్చి 6 87 న్యూ సెంట్రల్ 4-81.

ఇంజనీరింగ్:-బిహారీ మెటల్ 8-69.

మిశ్రమ జాబితా:-బెంగాల్ కెమికల్స్ 89-00. కలకత్తా ఎలెక్ట్రిక్ 16-19. జబల్‌పూర్ ఎలెక్ట్రిక్ 8-87. అమెరికన్ రిఫ్రిజిరేటర్ 14-75. అసోసియేటెడ్ బ్యాటరీ 17-25 బిటిస్ ఇండియా కార్పొరేషన్ 4-06. డాకర్ హాల్ లోహ్ మాన్ 4-37. ఇంగ్లీష్ ఎలెక్ట్రిక్ 9-50 గుడ్ ఇయర్ ఇండియా 25-00 హిందుస్తాన్ అల్యూమినియమ్ 18-50; మద్రాసు రబ్బర్ 12-62 కె. కె. నంథి టెక్ 16-00 మోనో నిట్స్ బెవెరీస్ 17-50, రాలి ఇండియా 128-00, యూనియన్ కార్బైడ్ 26-87.

టీ: ఫ్రంట్ 5-00 జుట్టాడి 11-62

ప్రిఫరెన్స్ వాటాల జాబితా:-

వైహాటీ (రెండవది 46-00; ఎలెక్ట్రిక్ కన్‌స్ట్రక్షన్ 9 8 శాతం 91-00; రోహ్‌టాస్ "బి" ప్రిఫరెన్స్ 41-00; టిటాఘడ్ పేపర్ 8 శాతం) 91-00.

స్టాక్ మార్కెట్ నేడు మధ్యాహ్నం 1:30 గంటలకు మూసివేయబడింది.

యూనిట్ ధర

బొంబాయి నవంబర్ 29

రేపటితోటున యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా యూనిట్ అమ్మకపు ధర 10-30కి పెంచబడింది. తిరిగికొనుగోలు ధర 10-00లో మార్పులేదు.

బొంబాయి స్టాక్ మార్కెట్

బొంబాయి నవంబర్ 29
(ముగింపు ధరలు)

స్టీల్స్:- ఇండియన్ బర్న్స్ 14-40 కాకా అర్డినరీ 95-80.

టెక్ స్టయిల్స్:- బొంబాయి డైయింగ్ 44 60; సెంచరీ ఇండియా 60-00; సెంచరీ మిల్స్ 524-50; ఇండియా యునైటెడ్ అర్డినరీ 2-82; ఇండియా యునైటెడ్ డిఫర్డ్ 0-48; కోహినూర్ 174 00; స్టాండర్డ్ 484 60; స్వదేశీ 178-00

మిశ్రమ జాబితా:-

అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీ 129-76. బేలాపూర్ సుగర్ 86 00 బొంబాయి బిర్లా పాత 40-75 బొంబాయి పెట్రోల్ 1-80 ఇండియన్ కార్బన్ 2-42 నేషనల్ రేయాన్స్ 398 50. హిందుస్తాన్ మోటార్స్ 13-96 ప్రీమియర్ ఆటో 65-70. ప్రీమియర్ కన్‌స్ట్రక్షన్ 184-00 సిండియా 14-88. కాకా కెమికల్స్ 20-16. కాకా లోకోమోటివ్స్ 196-50 వోల్టాస్ 215-00. ముకుంద్ ఐరన్ 11-20. భటాన్ 136 25. కాకా మిల్స్ 31-00. ఒరిస్సా సిమెంట్స్ 9 48. శివరాజ్‌పూర్ 7-72. కాకా ఆయిల్స్ 41-75. వాల్ చంద్‌నగర్ 97-50. విసెంట్ 141-50

మద్రాసు స్టాక్ మార్కెట్

మద్రాసు, నవంబర్ 29

మద్రాసు స్టాక్ మార్కెట్‌లో నేడు క్లియర్డ్ సెక్యూరిటీల జాబితాలోని సగంపైనే వాటాలలోనూ కూడా వ్యాపారం జరగలేదు. వ్యాపారం కూడా ఒక గంటసేపు మాత్రం కొనసాగింది.

ముగింపుధరలు (నవంబరు 29)

వాయిదాజాబితా:-

దక్కన్ సుగర్స్ 6-86, బ్లూమౌంటెన్స్ 2-38. కొచ్చిన్ మలబార్స్ 5 86. కళ్యాణ్ కెమికల్ ఆఫ్ 28-25 పౌకర్ లాసిన్ వ్యాలి 8-08, పెరియకరమలై 3-60 లక్ష్మి 57-50, మధుర 15-85 సౌత్ ఇండియా విస్కోజ్ 110-00, ట్రావెన్కూర్ రేయాన్స్ 11-90. అల్యూమినియమ్ ఇండస్ట్రీస్ 10-96. అశోక్ లీల్యాండ్స్ 5-40 దాల్మియా సిమెంట్స్ 10-10 ఇండియా సిమెంట్స్ 5-20, మెట్టూర్ కెమికల్స్ 7-40.

నగదు జాబితా:-

సెక్యూరిటీలు: భారత ప్రభుత్వ రుణాలు 4 1/2 శాతం (1985) 92-60 4 1/2 శాతం (1968) 92-25, 4 1/2 శాతం (1970) మద్రాసు పట్టణ రుణాలు 95-00, 4 1/2 శాతం (1972) 91-42 4 1/2 శాతం (1974) 91-05.

బ్యాంకులు:- ఇండియన్ బ్యాంక్ 146-00. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ 126-25. పంజాబ్ నేషనల్ బ్యాంక్ 18-60.

సుగర్స్ - ఆంధ్రా 10-75; కాపేరి 81-00; ఇ. ఐ. డి. 17-20; కె. సి. పి. 11-71; మైసూర్ 11-12; రత్నగిరి:- కెలాస్ 5-45; మలంకరా 22-75; రాజపాళి 15-00; వైకుంఠం 21-22

టీ - కేవపోలా 21-50; సైలెబారియా 10-50; హైలాండ్ 12-62; వాన్‌సుఖ్ 19-50; పార్క్ సైడ్ 33-40; ఫిర్ మేడ్ 22-00; యునైటెడ్ నీలగిరి 18-50.

కాఫీ:- కాఫీల్యాండ్ 17-30; రాజేంద్ర 20-66

టెక్ స్టయిల్స్:- బెంగుళూరు వులెన్స్ 114-00; బిర్లా వోమ్స్ 93-26; బొయంబటూర్ కాటన్ 102-00, కోయంబటూర్ వెస్టు నిట్ 115-00. లక్ష్మి 113-00 మెట్టూర్ 146-00 ప్రీమియర్ 112-50 రాజలక్ష్మి 57-75. వాసంత్ 98-00. వెంకటేశ్వర 92-30.

సిమెంట్స్:- ఒరిస్సా 39-83 కెమికల్స్:- ఫ్యాక్స్ 5-40; ట్రావెన్కూర్ కెమికల్స్ 19-87 టెక్స్‌టైల్స్:- స్టాండర్డ్ మోటార్స్ 9-75 ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్స్ 128-00

మిశ్రమజాబితా:- బిన్నీ 169-71 కార్బొరెండమ్ 155-00; మద్రాసు రబ్బర్ 12-65. ప్యారీస్ నైట్రేట్ 2-27 రాలీ ఇండియా 126-00; టెక్స్‌టూల్స్ 48-50; యునైటెడ్ ప్రొడక్ట్స్ 10-55; వెస్టర్న్ ఇండియా ప్లయిఉడ్స్ 134-00.

నగర మార్కెట్

హైదరాబాద్, నవంబర్ 29

రెడీ ధరలు:-

ఆముదాలు 144-00.
ఆముదం 82-00.
వేరు సెనగ 124-00.
వేరు సెనగ మూలె 30-60.
వేరు సెనగ పిట్టు 37-00.

సూర్యాపేటలో జూద గృహంపై పోలీసులదాడి

సూర్యాపేట నవంబర్ 29

స్థానిక డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ కె. నరసింహం, అధ్వర్యమున పోలీసువర్గాల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. పూర్ణచందర్ రావు గత ఆదివారం తెల్లవారుఝామున స్థానిక జూదగృహంపై దాడిజరిపి, 270రూపాయలు స్వాధీనపరచుకొన్నారు. పేకాట ఆడుతున్న ఏడుగురిని అరెస్టుచేసి విచారణ జరుపుతున్నట్లు తెలియజేశారు.

రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి నవంబర్ 20వ తేదీనాడు భద్రిరాజు పాలెం రైసుమిల్లుకు ప్రారంభోత్సవం జరిపినప్పటి దృశ్యం

ప్రణాళికల అమలులో విరామం ప్రసక్తి లేదు

ఉపప్రధాని మొరార్జీ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, నవంబర్ 29 (పి.టి.ఐ) కొత్త పంచవర్ష ప్రణాళిక రచనకు వచ్చే యేడాది చర్యలు తీసుకొనున్నట్లు ప్రధాన మంత్రి ఉపప్రధాని వేదు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గానికి తెలియ చేశారు.

ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పరిచాలన్న ప్రభుత్వ విధానంలో మార్పేమీ లేదని. శ్రీమతి ఇందిరా గాంధీ శ్రీ మొరార్జీ దేశాయ్ పునరుద్ఘాటించారు

పార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్ ఎస్ మిశ్రా ఈ సమావేశంలో ప్రణాళిక సమస్యపై చర్చ ప్రారంభించారు

సాధన సంపత్తిని సమకూర్చు కోవడమే మన ముఖ్య సమస్య అని శ్రీ మొరార్జీ వివరించారు.

ప్రణాళికలు తమలో "విరామం" ఇచ్చే ప్రసక్తి లేదనీ. ఇప్పుడు అమలు జరుపుతున్న వార్షిక ప్రణాళికలు కనీస ప్రణాళిక కార్యక్రమాలను సూచిస్తున్నవని శ్రీ దేశాయ్ వివరించారు

శ్రీశైలం హైస్కూల్ ప్రధానోపాధ్యాయునికి సన్మానం

శ్రీశైలం పాలెట్టు నవంబర్ 29

శ్రీశైలం ప్రాజెక్టు హైస్కూలు విద్యార్థుల సాంస్కృతిక సమితి అధ్యక్షులో ఈనెల 20వ తేదీన పాఠశాల అసెంబ్లీహాలులో. ప్రధానోపాధ్యాయులు శ్రీ వి. ఆంజనేయాచార్యులకు సన్మాన సభ జరిగింది. ఈ సభకు గిడుగు కళాశాల డైరెక్టర్ శ్రీ ఎస్. భీమారావు అధ్యక్షత వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వి. ఆంజనేయాచార్యులు, ప్రధాన ఉపాధ్యాయుడైన నాగార్జునసాగర్ హైస్కూలు ఆంధ్రోపాధ్యాయుడు శ్రీ గోలి వెంకటామయ్యగారిని సభకు పరిచయంచేశారు.

ఉపన్యాసకులు శ్రీ గోలి వెంకటామయ్య పోతన భాగవత విశిష్టతను గూర్చి ఉపన్యసించారు.

నాగార్జునసాగర్ హిల్ కాలనీలో, గత సంవత్సరము, పబ్లిక్ పరీక్షలలో స్కూలు ఫైనల్‌లో నూటికి నూరుమంది ఉత్తీర్ణులైనందున అక్కడి ఉపాధ్యాయులను 14వ తేదీన నూతన వస్త్రాలతో సన్మానించారు.

అక్కడి నుండి ఈ సంవత్సరం శ్రీశైలం పాలెట్టు ప్రధానోపాధ్యాయులుగా బదిలీచేయబడిన శ్రీ వి. ఆంజనేయాచార్యులను పైన పేర్కొన్న సందర్భమును పురస్కరించుకొని ఇక్కడ నూతన వస్త్రములతో సన్మానించారు.

విద్యార్థుల సాంస్కృతిక సంఘ కార్యదర్శి శ్రీ వి. సాయికుమారాచార్యులు వందనసమర్పణలో సభ ముగిసింది.

కృష్ణాజిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి మేనేజరు మృతి

విజయవాడ నవంబర్ 29 (పి.టి.ఐ.)

కృష్ణాజిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి మేనేజరు శ్రీ మాడభూషి శేషాచారి హృద్రోగంవల్ల నిన్న ఇక్కడ మృతిచెందారు ఆయన వయస్సు 46 సంవత్సరాలు శ్రీ శేషాచారికి భార్య ముగురు పిల్లలు ఉన్నారు.

కృష్ణాజిల్లా కలెక్టర్ కార్యాలయం నూతన భవన ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
విజయవాడ, నవంబర్ 29

మచిలీపట్నంలోని కృష్ణాజిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో నిర్మించిన నూతన భవనానికి రాష్ట్రగవర్నర్ శ్రీ పట్టం తాణుపిళ్ళై నిన్న ప్రారంభోత్సవం చేసారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు హాజరైనారు. ప్రారంభోత్సవసభలో గవర్నరు శ్రీ తాణుపిళ్ళై ప్రసంగిస్తూ కార్యాలయాలలో పైనుండి వచ్చిన కార్యక్రమాల నిర్వహణలోనే ప్రజల సమస్యలు పరిష్కరించే పాటి నిర్ణయాలు కైకొనడంలో ఆలస్యము జరుగకుండా చూడ వలసిందని జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేసారు. పనులు త్వరితంగా పూర్తి కావడానికి వీలుగా ఇతర శాఖల అధికారులతో ఫోన్ పై మాట్లాడి సమస్యను చక్కబెట్ట వలసిందని ఆయన సూచించారు. పరిపాలన వ్యవహారాలు సాధ్యమైనంత సమర్థవంతంగా కొనసాగడానికి అధికారుల మధ్య సమన్వయ దృక్పథం నెలకొనడానికై ప్రయత్నించ వలసిందని గవర్నర్ శ్రీ తాణుపిళ్ళై ఐ. ఎ. ఎస్. కేడర్ అధికారులకు సూచించారు.

శివరామపల్లి స్కూలు భవనాలకు ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ నవంబర్ 29

హైదరాబాద్ రోటరీ క్లబ్ జిల్లా పరిషత్ కలసి సంయుక్తంగా శివరామపల్లిలో నిర్మించిన హైస్కూలు భవనాలకు రోటరీ క్లబ్ గవర్నర్ శ్రీ పాద జిల్లాడి ప్రారంభోత్సవం చేసారు. రోటరీ క్లబ్ కృషిని ఆయన ప్రశంసించారు.

సర్వోదయనిధి రోటరీ క్లబ్ జిల్లా పరిషత్ కలసి యీ భవనం నిర్మించాయని త్వరలోనే ఇది కళాశాల కాగలదని ఆయన అన్నారు.

ప్రేమ జిలాల్ జి సమావేశానికి అధ్యక్షత వహించారు.

జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ లోకిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యాభ్యాసం నిలువలను తెలుసుకోవాలని అన్నారు

ప్రభుత్వం అనుపరస్తున్న విద్యా విధానాన్ని ఆయన వివరించారు.

శ్రీ మల్లికార్జునరావు నివేదిక సమర్పించారు.

శ్రీ రమేష్‌చంద్రలాహోటి కూడా ప్రసంగించారు

కరీంనగర్‌లో తంతితపాల శాఖ వారోత్సవాలు

కరీంనగర్, నవంబర్ 29

కరీంనగర్‌లోని ప్రధాన తపాలా కార్యాలయంలో ఈ నెల 12 వ తేదీ నుండి 17 వ తేదీవరకు తంతి తపాలా వారోత్సవాలు జరిగినవి ఈ సందర్భంగా తపాలా కార్యాలయంలో పోస్టర్లను ప్రదర్శించారు పట్టణంలోని ముఖ్య అధికారులు జిల్లాకలెక్టర్ శ్రీ ఎల్ మాలకొండయ్య ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ప్రధానఅధ్యాపకులు తపాలా కార్యాలయాన్ని సందర్శించారు కరీంనగర్ పోస్టాఫీసు సూపరింటెండెంటు శ్రీ ఎమ్ ఏ ఖాన్ పై అధికారులు సందర్శించిన సమయంలో వారి వెంట ఉండి, తపాలా కార్యాలయం పనిచేసే విధానాన్ని వారికి వివరించారు.

ఉత్సవాల ఆఖరురోజు సినిమా ప్రదర్శన ఏర్పాటుచేసి. తంతి తపాలాశాఖ కార్యక్రమాలను గురించిన ఏడు ఫిల్ములను ప్రేక్షకులకు చూపించారు.

నేడే చూడండి! నేడే చూడండి!!
సతీ సులోచన
దర్శకత్వం: రజనీకాంత్
డా॥ యస్. టి. రామారావు, యస్. వి. రంగారావు, కాంతారావు, రమణారెడ్డి, అంజలి, సంధ్య వగైరా.
సాగర్ హైదరాబాద్
చివరి 3 ఆటలు: 2-30, 6-00, 9-30
దివ్యదత్త రిలీజ్

నేడే చూడండి! నేడే చూడండి!!
విజయవంతమైన 4వ సంయుక్త వారం
"తల్లికిచ్చిన మాటకోసం తన సౌభాగ్యాన్ని త్యాగం చేసిన ఆదర్శ యువతి గాథ"

దిల్‌షాద్ హైదరాబాద్ అలంకార్ సికింద్రాబాద్ లక్ష్మి వరంగల్
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

నేడే చూడండి! నేడే చూడండి!!

బసంత్ - హైదరాబాద్ రాజేశ్వర్ - సికింద్రాబాద్
శ్రీ దుర్గాకళామందిర్ - వరంగల్
రోజూ 3 ఆటలు: 2 30, 6-00, 9-30
అడ్వాన్స్ బుకింగ్ ఆటల సమయాలలో కలదు

9వ సంయుక్త వారం
నేడే చూడండి
శ్రవణానందమైన ఘంటసాల సంగీతంతో ఈస్మన్ కలర్‌లో తీసిన అత్యుత్తమ చిత్రం

ప్రభాత్ హైదరాబాద్ అపూర్వ లాలీదర్వాజ
చిత్రాణి సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30
నవీన్ థియేటర్ - వరంగల్
శ్రీనివాసమహల్ - ఖమ్మంమెట్

16 వ సంయుక్తవారం
ప్రతి వారు తప్పక చూచి ఆనందించవలసిన చిత్రం
శ్రీ విఠలాచార్య సమర్పించు
విఠల్ కంబైన్స్
అగిడోర
దర్శకత్వం బి.వి. శ్రీనివాస్ సంగీతం విజయాకృష్ణమూర్తి
కాంతారావు త్యాగరాయణ, రతి విజయలలిత రూపశ్రీ రాజశ్రీ
తదుపరిమార్పు: అమర్ - చిక్కలగూడ
సుభాష్ - మహీపాల్‌బాద్ సెలెక్ట్ - బోలారం
రోజూ 3 ఆటలు: 2.30, 6-00, 9-30
ప్రభాత్ - నిజామాబాద్ పూరా రిలీజ్

100వ సంయుక్త రోజు
"రాధామానస చోరుని రాసక్రీడలు మనోహరంగా చిత్రించిన అత్యుత్తమ పౌరాణిక చిత్రం



దీపక్ - హైదరాబాద్ అంజలి - సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు: 1.45, 5-45 9 30
మరియు
రామా - వరంగల్ సుందర్ - ఖమ్మంమెట్
సూచన:
అంజలి సికింద్రాబాద్ ఒక వారం మాత్రమే
— ఉషా రిలీజ్

రేపే మ్యాట్నీతో గొప్ప పునః ప్రారంభం
శ్రీ వాణీఫిల్మ్స్ వారి

నాదీ ఆడజన్మే
డా॥ యస్. టి. రామారావు, యస్. వి. రంగారావు, హరినాథ్
సావిత్రి జమున వగైరా
సాగర్ - (హైదరాబాద్)
రోజూ 3 ఆటలు 2-30, 6-00 9 30
మూవీస్ రిలీజ్

స్పీకర్ చర్య

(1వ పేజీ తరువాయి)

మంది ఉదయం 7-30కే అసెంబ్లీ భవనానికి వచ్చారు ఉదయం పదిగంటలకు భవనం తలుపులు తెరువగానే వారు అధికార పక్ష స్థానాలను ఆక్రమించుకున్నారు. పి.డి.ఎఫ్ వర్గానికి చెందిన 16మంది సభ్యులు ముఖ్యమంత్రి శ్రీ పి.సి. ఘోష్. మరొక ఇండిపెండెంట్ సభ్యుడు కూడా అధికార పక్ష స్థానాలను ఆక్రమించుకున్నారు.

ఐక్యసంఘటన సభ్యులు కూడా సుమారు పది గంటలకే అసెంబ్లీ భవనం వద్దకు వచ్చారు. కాని వారు లోనికి వెళ్లి స్థానాలను ఆక్రమించుకోలేదు.

పోలీస్ బందోబస్తు

అసెంబ్లీ భవన వద్ద చుట్టుప్రక్కల గట్టి పోలీసు బందోబస్తు చేసారు అసెంబ్లీ భవనంలోనికి వెళ్లే వారిని తనిఖీ చేసిన తరువాతనే లోనికి పోనిచ్చారు.

యు, ఎఫ్, లెజిస్లేచర్ పార్టీ సమావేశం

ఐక్యసంఘటన లెజిస్లేచర్ పార్టీవేటి ఉదయం అసెంబ్లీహాలులోనే సమావేశమై మధ్యాహ్నం అసెంబ్లీ సమావేశమైనప్పుడు అవలంబించవలసిన వైఖరిని నిర్ణయించినది.

బర్తరఫ్ చేయబడిన ముఖ్యమంత్రి ప్రభుత్వంలోని ఉపముఖ్యమంత్రి శ్రీ జ్యోతి బాసు మాట్లాడుతూ తమ సభ్యులంతా వేటి సమావేశానికి హాజరైనారని చెప్పారు.

ఐక్యసంఘటన ప్రభుత్వాన్ని గవర్నర్ బర్తరఫ్ చేసి, శాసనసభను సమావేశపరచడం న్యాయవిరుద్ధమని యు.ఎఫ్. సభ్యులు అసెంబ్లీలో స్పష్టం చేయగలరని ఆయన అన్నారు.

మీరే ప్రతిపక్ష నాయకులుగా కొనసాగుతారా అని శ్రీ బాసును విలేఖరులు అడుగగా ఆసమస్య ఉత్పన్నం కాదని తమ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయడం న్యాయ విరుద్ధమని చట్ట సమ్మతంకాదని అడ్డుపడ్డారు.

వామిపక్షేతర సభ్యులు నలుగురిలో ముగ్గురు వేటి యు. ఎఫ్. సమావేశానికి హాజరైనారు. నాలుగవ సభ్యుడు శ్రీ సరోజ్ ఇంతకు పూర్వం రాజీనామా చేసారు. గవర్నర్ ఆయనచే తిరిగి బాధ్యతలు చేపట్టించారు. ఆయన వేటిఉదయం శాసన సభ్యుడుగా తిరిగి ప్రమాణ స్వీకారం చేసారు.

ముఖ్యమంత్రి శ్రీ ఘోష్ మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో అసెంబ్లీకి వచ్చారు. "డాక్టర్ ఘోష్ జిందాబాద్" "వందేమాతరం" అనే నినాదాలతో కాంగ్రెస్ సభ్యులు పి.డి.ఎఫ్. సభ్యులు ఆయనకు స్వాగతంచెప్పి లోనికి తీసుకు వెళ్లారు.

స్పీకర్ అభ్యంతరం

అసెంబ్లీ భవనం ఆవరణలో ఆ విధంగా నినాదాలు చేయడంవంటి ఆచారం ఇదివర కెక్కడైనా వున్నదేమో విచారణ జరపగలనని స్పీకర్ శ్రీ బి. కె. దేవర్జీ అన్నారు. అసెంబ్లీలో నినాదాలుచేసినవారికి "పాస్"లు ఉన్నాయో లేవో తనిఖీ చేయవలసినదిగా కూడా ఆయన ఉత్తర్వు చేసారు.

ముఖర్జీ ఆక్షేపణ

అసెంబ్లీలో సాంప్రదాయాలను మార్చుచేసి జరిపే పర్యాటనపట్ల ఆక్షేపణ తెలియచేస్తూ శ్రీ అజయ్‌కుమార్ ముఖర్జీ స్పీకర్‌కు ఆక్షేపణ తెలియ చేసారు.

ఘోష్‌పట్ల కాంగ్రెస్ విశ్వాసం

శ్రీ పి. సి. ఘోష్ మంత్రివర్గంలో విశ్వాసం ప్రకటిస్తూ 129 కాంగ్రెస్ సభ్యులు సంతకాలుచేసిన ఒక పత్రాన్ని స్పీకర్‌కు సమర్పించామని పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యదర్శి డాక్టర్ పి. సి. చందర్ చెప్పారు.

పి. డి. ఎఫ్ సభ్యులు 18 మంది కూడా అదే విధంగా మరో పత్రం సమర్పించారనికూడా ఆయన చెప్పారు.

శాసన మండలి చైర్మన్ డాక్టర్ పి. సి. చౌదరి గత రాత్రి అసెంబ్లీ భవనంచెరుకున్నారు. సకాలంలో అసెంబ్లీ ఉండాలని, ముందువచ్చే అవాంతరాలు కారణంగా తాను కౌన్సిల్‌ను హాజరుకాలేని పరిస్థితి ఏర్పడరాదనే యీవిధంగా సేసానని ఆయన చెప్పారు.

ప్రశాంత పరిస్థితి

కలకత్తాలోను పరిసర ప్రాంతాలలోను మొత్తంమీద పరిస్థితి ప్రశాంతంగా ఉన్నదని పోలీసులు వేటి మధ్యాహ్నం చెప్పారు

కలకత్తా హైకోర్టు వద్ద స్వల్పం చిన్నపాటి ఘర్షణ జరిగింది.

పోలీసులతో ఘర్షణకు దిగిన 40మందిని తరువాత అరెస్టు చేసారు.

అసెంబ్లీ సమావేశం వాయిదా పడిన తరువాత. ఆర్ టి.సి బస్సును తగులబెట్టబోయిన గుంపును పోలీసులు లాఠీలు ప్రయోగించి చెదరగొట్టారు.

మధ్యాహ్నం షిఫ్టుమండి వర్కర్లు డ్యూటీకి హాజరు కానందున దక్షిణ ప్రాంతంలో ప్రదర్శనలు నడపడం జరిగింది.

యు.ఎన్ ఐ వార్త ప్రకారం శాసనసభా భవనం వెలుపల ప్రదర్శనలు జరుపడానికి కొందరు ప్రయత్నించారు కాని పోలీసులు వారిని చెదరగొట్టారు. కొందరిని అరెస్టు కూడా చేసారు. కొన్నిచోట పోలీసులపైన దాడులు జరిగాయి. రాళ్ళతో మా ఇటుకలతోనూ కొట్టారు పోలీసులు ఆ ప్రాంతాలలో కాస్పువాయువు ప్రయోగించారు. ఒక డబుల్ డెక్కర్ బస్సుపైన ఒక కాలు వేసారు గుండెలను పోలీసులు అరెస్టుచేసారు బస్సును తగులబెట్టడానికి కొందరు ప్రయత్నిస్తుండగా పోలీసులు తమ ధైర్యం దుస్సంఘటనను నివారించింది.

వారణాసిలో కర్ఫ్యూ అమలు

ఇంగ్లీషు వ్యతిరేక ప్రదర్శకులపై కాల్పులలో ఒక విద్యార్థి మరణం

వారణాసి, నవంబర్ 29

దక్షిణ వారణాసిలో నేటి సాయంత్రం 6 గంటలనుండి కర్ఫ్యూ ప్రకటించారు.

నేటి మధ్యాహ్నం పోలీసు కాల్పులలో ఒక బెంగాలీ విద్యార్థి మరణించాడు.

ఇంగ్లీషుకు వ్యతిరేకంగా జరుగుతున్న విద్యార్థుల ఉద్యమ సందర్భంగా ఈ కాల్పులు జరిగాయి.

స్టేషన్‌లో కల్లోలం

ఇంగ్లీషుకు వ్యతిరేకంగా ఆందోళన జరుపుతున్న వారణాసి విద్యార్థులు సుమారు ఐదు వేలమంది నిన్న సాయంత్రం కంటోన్మెంట్ రైల్వేస్టేషనుకు ఊరేగింపుగా వెళ్ళి రైల్వే ఆస్తిని ధ్వంసం చేసారు.

స్టేషన్ కిటికీ అద్దాలు పగులగొట్టారు ఇంగ్లీషులోఉన్న బోర్డులను ముక్కలు ముక్కలు చేసారు. నాలుగు గంటల సేపు పట్టాలపై బైఠాయించి రైళ్ళ రాకపోకలకు అంతరాయం కలిగించారు.

రైలు ఇంజన్లపైకి ఎక్కి మైకులు బిగించి అధికారభాషా సవరణబిల్లుకు వ్యతిరేకంగా నినాదాలుచేసారు. పార్టీ జెండాలను ధ్వంసం చేసారు. వస్తువులు బయటకుకనిపించేటట్లు అమర్చడానికి వీలైనగాజు పేటికను పగులగొట్టారు. బోర్డులు మొదలైనవాటిని రైలు మార్గానికి అడ్డంగా పడవేసి రైళ్ళ రాకపోకలకు అంతరాయం కలిగించారు.

దాదాపు ఐదుగంటల సేపు ఆ స్టేషన్‌లో పని స్తంభించిపోయింది. మధ్యాహ్నం రెండున్నర గంటలకు వచ్చిన అప్పర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ రాత్రి 8 గంటల వరకూ అక్కడే ఆగిపోవలసి వచ్చింది.

ఆ సమీపంలో ఒక గూడ్స్ రైలును కూడా ఆపివేసారు.

సుమారు 50 వేలరూపాయల విలువగల ఆస్తినష్టమై ఉంటుందని అంచనా వేసారు.

ఆ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకొనేంత వరకూ విరామమనేది లేదని బెనారస్ హిందూ విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘాధ్యక్షుడు శ్రీ డి. మజుందార్ చెప్పారు.

ఇంగ్లీషుకు విద్యార్థులు వ్యతిరేకులు కారనీ దానిని సహభాష చేయడమే తమకు అభ్యంతరమనీ ఆయన చెప్పారు

నగరంలో వాలుగు వైపులా జట్లు జట్లుగా తిరుగుతూ ఇంగ్లీషులో ఉన్న బోర్డులను తీసివేసారు.

విద్యార్థుల విజ్ఞప్తిని పురస్కరించుకొని నగర మంతటా హర్తాళ్ జరిగింది సినిమాలు కూడా ఆపివేసారు.

విద్యాసంస్థల మూసివేత

విద్యార్థులు ఆందోళన జరుపుతున్న దృష్ట్యా వేటినుండి విద్యాసంస్థలన్నిటిని మూసివేసారు.

వారణాసి కంటోన్మెంటు పారనాధ్‌లలో గత అర్ధరాత్రినుండి నిషేధాజ్ఞలు విధించారు.

మిల్లులపై ధాన్యం లెవీకి కోటాలు

మర ఆడించడానికి తెచ్చిన బియ్యంలో కొంతభాగం సేకరణ

హైదరాబాద్, నవంబర్ 29 యు.ఎన్.ఐ

రాష్ట్రంలోని ప్రతి బియ్యం మిల్లు 30 రోజులలో విసరగలిగినన్ని బియ్యం ప్రభుత్వానికి ఇవ్వాలని బియ్యం సేకరణ (లెవీ) ఉత్తర్వు నిర్దేశిస్తున్నది. ఈ ఉత్తర్వు వెంటనే అమలుకు వస్తుంది.

మిల్లులో బియ్యం పట్టించుకొనే వ్యక్తులుకూడా కలెక్టర్ నిర్ణయించిన మేరకు బియ్యం ప్రభుత్వానికి ఇవ్వవలసి ఉంటుంది.

ఆకాశవాణి

శుక్రవారం 1.12.1967

హైదరాబాద్-ఎ

405.4 మీ 740 కిలోసై
89.42 మీ 3355 కిలోసై
ఉ: 6.00 నుండి 7-45 వరకు
42.02 మీ 7140 కిలోసై
ఉ: 8-00 నుండి 9-00 వరకు
30.86 మీ 9720 కిలోసై
మ: 11-45 నుండి 12-05 వరకు
మ: 12-30 నుండి 2-30 వరకు
32.50 మీ 4800 కిలోసై
సా: 5-30 నుండి రా: 10-40 వరకు
ఉ: 6-00 వందేమాతరం, మంగళ ధ్వని, 6-10 భక్తిరంజని (విజయవాడ నుండి కేంద్రం) 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 సూక్తి ముక్తావళి 6-50 వాద్య గోష్ఠి 7-00 తెలుగులో వార్తలు 7-15 గాంధీ మార్గము 7-40 విరామ సంగీతం 7-45 శాస్త్రీయసంగీత 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 పళని విజయలక్ష్మి: గాత్రం 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి
మ: 11-45 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడ నుండి కేంద్రం) 12-05 ప్రసార సమాప్తి.
మ: 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడ నుండి కేంద్రం) 1-00 పనిలేదా వాణి (విజయవాడ నుండి కేంద్రం) 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 చిత్రసీమ 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, చిత్రసీమ 2-30 ప్రసార సమాప్తి.
సా: 5-30 సానిక ప్రకటనలు 5-35 లలిత సంగీతం 6-30 పద్యపఠనము 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ) (హైదరాబాద్, కడపలు మాత్రమే) 6-25 ముఖ్య ప్రకటనలు, విరామ సంగీతం 6-30 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7-00 తెలుగులో వార్తలు 7-15 తెలుగుబాట (విజయవాడ నుండి కేంద్రం) 7-30 నోరి నాగభూషణం: పడోలిన్ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 ఢిల్లీ నుండి రాత్రి 9 30 సాహిత్య కార్యక్రమము (విజయవాడ నుండి కేంద్రం) 10-00 పళని విజయలక్ష్మి: గాత్ర 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 హిందీలో వార్తలు 10-40 వాతావరణసూచన. జనగణమన ప్రసార సమాప్తి.

కడప

338.6 మీ 890 కిలోసై
సా: 5-30 నుండి రా: 10-40 వరకు
శనివారములు మాత్రము
సా: 5-30 నుండి రా: 11-10 వరకు

విశాఖపట్నం

384.6 మీ 780 కిలోసై
సా: 5-30 నుండి రా: 10-40 వరకు

హైదరాబాద్-బి

289 మీ 1040 కిలోసై
మ: 2-00 శాస్త్రీయ సంగీత 2-10 ఉర్దూలో వార్తలు 2-20 ప్రాదేశిక సంగీత 2-30 విలాయత్ హుస్సేన్ ఖాన్ ఖయాల్ 3-00 ప్రసార సమాప్తి
సా: 6-00 హాలిం జాఫర్ ఖాన్: సితార్ శరణ్ రాణి: సరోద్ 8-45 జానపద గేయాలు 9-00 హిందీలో కార్యక్రమము 9-15 ఉర్దూలో వార్తలు 9-30 ఉర్దూలో కార్యక్రమము 10-00 జనగణమన. ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ 840 కిలోసై
ఉ: 6-00 వందేమాతరం, శుభోదయం, ప్రసార విశేషాలు 6-10 భక్తిరంజని (హైదరాబాద్ నుండి కేంద్రం) 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 సూక్తి ముక్తావళి 6-50 బజారు ధరలు 6-55 విరామ సంగీతం 7-00 తెలుగులో వార్తలు 7-15 గాంధీమార్గము 7-40 కె. సీతారామయ్య: గాత్రం 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 హైదరాబాద్ నుండి 9-00 ప్రసార సమాప్తి.
మ: 11-45 ప్రాథమిక పాఠశాలలకు అనుపకము నాటిక 12-05 ప్రసార సమాప్తి.
12-30 కార్మికుల కార్యక్రమము 1-00 పనిలేదా వాణి స్త్రీల కార్యక్రమము 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన 2-01 చిత్ర తరంగిణి - ఫిల్మ్ సంగీత 2-30 ప్రసార సమాప్తి.
సా: 5-30 సానిక ప్రకటనలు 5-35 లలిత సంగీతం, పద్యపఠనం (హైదరాబాద్ నుండి కేంద్రం) 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 వాద్యబృందము 6-25 ప్రకటనలు 6-30 సంగీత సమాజము 7-00 తెలుగులో వార్తలు 7-15 జీడిపప్పు ఎగుమతి-ప్రసిద్ధ వ్యాపారులలో 7-30 సంగీత కచేరి (హైదరాబాద్ నుండి కేంద్రం) 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 ఢిల్లీనుండి రాత్రి 9-30 సాహిత్యవాదిని 10-00 కె. సీతారామయ్య: గాత్ర 10-30 ఆంగ్లములో వార్తలు 10 35 జనగణమన ప్రసార సమాప్తి.

Printed by K. R. Pattabhiram, B. A. for the Proprietors of the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E.E. Editor: Gora Sastry

నేడే ఉదయం 11 గంటల ఆటతో విడుదల

ఏ కుటుంబానికైనా ఎదురు కాగల సంఘర్షణ, ఎందరికో అనుభవమై వుండగల ఎన్నెన్నో కరుణామయ విభాతాలు, గుండె గుండెకూ అవసరమైన శాశ్వతానురాగబంధం—మీ చిత్రంగా చిత్రీకరించిన వినూత్న చిత్రరాజం

SAP
సుభాషిణీ ఆర్ట్ పిక్చర్స్

ఆడపడుచు

నిర్మాత - దర్శకుడు:
కీ॥ హేమాంబరధరరావు

పూర్ణా రిలీజ్

కా॥ ఎన్. టి. రామారావు రేలంగి, పద్మనాభం, శోభన్‌బాబు సదలవాడ, మోహన్‌దాస్ రామ్‌చంద్రరావు, చంద్రకళ, జానశ్రీ, గీతాంజలి, రాధాకుమారి, అతిథినటులు : పృథ్వీరాజ్, హరినాథ్, నాగభూషణం

ఒకే పర్యాయం

కమల్ హైదరాబాద్ | రీగల్ ఖైరతాబాద్ | మనోహర్ సికింద్రాబాద్ | సరోజ్ వరంగల్

నేటి నుండి ఆదివారం వరకు రోజు 4 ఆటలు: 11-00, 2-30, 6-00, 9-30

అడ్వాన్స్‌బుకింగ్ కమల్ ఉదయం 11 నుంచి 1.0 వరకు రీగల్ ఆటల సమయమందు మాత్రమే